1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 168 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 07 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 168 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 07 May 2025 PAGES : 8 PRICE : 3/-

# రూ.1కే విద్యుత్ సరఫరా..

## ఏపీ నూతన ఎలక్ట్రానిక్ పాలసీ విడుదల

**ఎలక్ట్రానిక్స్ తయారీకి ఏపీ భారీ ప్రోత్సాహం**

**రూ.4.2 లక్షల కోట్ల ఉత్పత్తి, 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 6)**



రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ రంగం అభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నూతన ఎలక్ట్రానిక్ ఉత్పత్తి విధానానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ పాలసీ ద్వారా రూ.4.2 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను రాష్ట్రంలో తయారు చేయాలని, అలాగే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ నూతన విధానం కింద, ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్లకు పెట్టుబడుల ఆధారంగా, కేటగిరీల వారీగా ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ముఖ్యంగా, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి యూనిట్లకు 100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇవ్వనున్నట్లు తెలిపింది. అంతేకాకుండా, పరిశ్రమలో నియమితులయ్యే ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.4,000 నుంచి రూ.6,000 వరకు ఐదేళ్ల పాటు ప్రోత్సాహకంగా అందించనున్నారు. పారిశ్రామిక ప్రగతికి అత్యంత కీలకమైన విద్యుత్‌ను కూడా రాయితీపై అందించాలని నిర్ణయించారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు -మిగతా 2లో

## రిజర్వేషన్ రైలుబోగీ లాంటిది.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 6)**

రిజర్వేషన్లను ఉద్దేశించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోని కుల ఆధారిత రిజర్వేషన్లు రైలు బోగీల్లాంటివని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆ కంపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన వ్యక్తులు ఇతరులను లోపలికి రానివ్వరని పేర్కొంది. మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో ఓబీసీ రిజర్వేషన్లపై వేసిన పిటిషన్ విచారణలో భాగంగా సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈవిధంగా స్పందించారు.మహారాష్ట్రలో 2016-17లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఓబీసీ కోటా విషయంలో జరుగుతోన్న న్యాయపోరాటంలో ఎన్నికల నిర్వహణలో జాప్యం చోటుచేసుకుంటోంది. ఓబీసీలకు 27 శాతం కోటాను అమలుచేయడం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌ను 2021లో సుప్రీంకోర్టు కొట్టివేసింది. కాగా.. ఓబీసీలకు సంబంధించిన డేటా ఉన్నప్పటికీ, దానిని ప్రభుత్వం ఉపయోగించడం లేదని తాజాగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన అధికారుల ద్వారా స్థానిక సంస్థలను ఏకపక్షంగా నడుపుతోందని ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందేందుకు ఓబీసీలలోనే వెనకబడిన వారిని గుర్తించాలని మరో న్యాయవాది తన వాదనను వినిపించారు.ఈ క్రమంలోనే న్యాయమూర్తి స్పందించారు. “దేశంలో రిజర్వేషన్లు రైలు కంపార్ట్‌మెంట్ల మాదిరిగా మారాయి. అందులోకి ప్రవేశించిన వ్యక్తులు ఇతరులను లోపలికి రానివ్వరు. అయితే ప్రభుత్వాలు మరిన్ని వెనకబడిన తరగతులను గుర్తించాలి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వ్యక్తులు ఉన్నారు. వారు రిజర్వేషన్ ప్రయోజనం ఎందుకు పొందకూడదు..? కొన్ని కుటుంబాలు, సమూహాలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నాయి” అని ఆయన అన్నారు.

## ఉగ్రదాడిపై సమాచారమున్నా.. ఎందుకు భద్రత కల్పించలేదు..?: ఖర్గే



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 6)**

పహల్గాం ఉగ్రదాడి వ్యవహారానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. పహల్గాంలో మరింత భద్రత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ‘సంవిధాన్ బచావో’ పేరుతో రాంచీ వేదికగా నిర్వహించిన సభలో ఖర్గే ఈ విధంగా స్పందించారు.

“దేశంలో పరిస్థితుల గురించి మీ అందరికీ తెలుసు. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి నిఘా వైఫల్యం ఉందని ప్రభుత్వం అంగీకరించింది. ఇంటెలిజెన్స్‌ను పటిష్ఠ పరచుకుంటామని వాళ్లే చెప్పారు. దాడికి మూడు రోజుల ముందే నిఘా సమాచారం ఉందని నాకు తెలిసింది. అలాంటప్పుడు అక్కడ (పహల్గాంలో) తగినంత భద్రతా ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నా ” అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని మల్లికార్జున ఖర్గే మరోసారి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా దేశమే తొలి ప్రాధాన్యమన్నారు. రాజకీయ విభేదాలకంటే జాతీయ ఐక్యతే ముఖ్యమన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే.. ప్రభుత్వరంగ సంస్థలను మూసివేయడమే మోదీ విధానమని ఆరోపించారు. ఆదివాసీ నేతలను భయపెట్టే ధోరణిని అవలంబించకూడదని కేంద్రానికి సూచించారు.

## పూర్తి సహకారం అందిస్తాం: ప్రధాని మోదీకి ఖతార్ అమీర్ షేక్ తమీమ్ హామీ



పహల్గామ్‌లో ఉగ్రదాడి... ఖతార్ అమీర్ షేక్ తమీమ్ నుంచి ప్రధాని మోదీకి ఫోన్

బాధిత కుటుంబాలకు ఖతార్ అమీర్ ప్రగాఢ సంతాపం

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ

దాడి సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో పూర్తి సహాయం -మిగతా 2లో

## అత్యంత కఠినమైన జైలు మళ్లీ ఓపెన్

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 6)**

అమెరికాలోనే అత్యంత కఠినమైన, 60 ఏళ్ల కిందట మూతపడిన అల్కాట్రాజ్ జైలును తెరవాలని అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించారు. కాలిఫోర్నియాలోని ద్వీపంలో ఉండే ఈ జైలును తెరవాలని అధికారులకు ఆదేశా లిచ్చానని ఆయన వెల్లడించారు. ఈ జైలు నుంచి అమెరికా ప్రధాన భూభాగంలోకి రావడం అత్యంత కష్టం. ‘చాలా కాలంగా అమెరికా దుర్మార్గమైన, హింసాత్మకమైన.. తరచూ నేరాలు చేసే వారివల్ల ఇబ్బందులు పడుతోంది. వారు దేశానికి ఎటువంటి సేవలు అందించకపోగా బాధపెడుతున్నారు. గతంలో ఇటువంటి అత్యంత ప్రమాదకరమైన నేరగాళ్లను అత్యంత దూరంగా ఉండే జైళ్లలో ఉంచాం. ప్రజలకు ఎటువంటి హాని చేయలేనంత దూరంలో వారిని పెట్టాం. అటువంటి కఠిన శిక్షలను మళ్లీ తేవాల్సిన అవసరం ఉంది. అందుకే మళ్లీ ఆ జైలును పునర్నిర్మించి తెరవాలని జైళ్లశాఖ, న్యాయశాఖ, ఎఫ్‌బీఐ, హోంలాండ్ భద్రతా విభాగాలను ఆదేశించా’ అని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ‘ట్రూత్’ద్వారా ఆదివారం సాయంత్రం వెల్లడించారు. బలమైన సముద్ర అలలతోపాటు అత్యంత చల్లని పసిఫిక్ నీటితో నిండి ఉండే అల్కాట్రాజ్ జైలు ఖైదీలకు నరకం లాంటిది. ‘ద రాక్’ అని పిలిచే ఈ జైలులో గ్యాంగ్‌స్టర్ అల్ కాపోన్, జార్జ్ మెషీన్ గన్ కెల్లీ లాంటి కరడుగట్టిన నేరగాళ్లను ఉంచారు. దీనిపై సినిమాలూ నిర్మితమయ్యాయి. 29 ఏళ్లపాటు మనుగడలో ఉన్న ఈ జైలు నుంచి తప్పించుకోవడానికి 36 మంది 14 సార్లు ప్రయత్నించారు. వారందరూ దొరికిపోయారు. అధిక నిర్వహణ ఖర్చుల కారణంగా 1963లో ఈ జైలును మూసివేశారు. ప్రస్తుతం అల్కాట్రాజ్ ద్వీపాన్ని పర్యాటక కేంద్రంగా మార్చారు.

## రేషన్ కార్డులు లేనివారికి శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం

నేటి నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూడా అనుమతి

క్యూఆర్ కోడ్, ప్రభుత్వ చిహ్నంతో స్మార్ట్ కార్డుల జారీ

నెల రోజుల పాటు దరఖాస్తు ప్రక్రియ... గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు

ఈ నెల 12 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా దరఖాస్తుల స్వీకరణ -మిగతా 2లో

## యుద్ధ సన్నద్ధత పెంచుదాం

దాడుల్ని ఎదుర్కోవడంపై అన్ని రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్

సురక్షితంగా ఉండటంలో ప్రజలకు శిక్షణ ఇవ్వండి

రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ ఆదేశం

ప్రధానితో రక్షణ శాఖ కార్యదర్శి భేటీ

పాక్‌కు మరో ఆనకట్ట నుంచి నీరు నిలిపివేత

ఇంకో క్షిపణిని పరీక్షించిన దాయాది దేశం

దౌత్యయత్నాల్లో ఇరాన్

మేం పాకిస్థాన్ పక్షమే: చైనా





**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 6)**

పహల్గాం ఉగ్రదాడికి పాల్పడి తప్పిదం చేసినవారికి, ఘోర కుట్రలో భాగస్వాములైన వారికి కనీవినీ ఎరగని చావుదెబ్బ తప్పదని హెచ్చరించిన భారత ప్రధాని నరేంద్రమోదీ ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారా? దాయాది పీచమణిచేలా కొరడా ఝుళిపించనున్నారా?.. వేగంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఈ అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. అన్ని రాష్ట్రాల్లో యుద్ధ అప్రమత్తతకు కేంద్రం పిలుపునివ్వడం దీనికి బలాన్ని చేకూరుస్తోంది. గగనతల దాడుల గురించి హెచ్చరించే సైరన్ల వ్యవస్థ పనిచేసేలా చూడాలని, ఇతరత్రా స్వీయరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కేంద్ర హోంశాఖ సోమవారం అన్ని రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనేదానిపై పౌరుల్ని సమాయత్తం చేసేందుకు ఈ నెల 7న (బుధవారం) మాక్‌డ్రిల్ నిర్వహించాలని కోరింది. అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ ఎన్‌ఎస్‌ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది. వైమానిక దాడులు జరిగితే.. ఎలా వ్యవహరించాలి? ప్రజలు ఆందోళనకు గురికాకుండా వారికి ఎలాంటి సూచనలు చేయాలి? సైరన్ ఇచ్చి ఎలా అప్రమత్తం -మిగతా 2లో

## త్వరలో జగన్ రెడ్డికి కూడా అదే గతి పడుతుంది



యాక్సెస్ ఎనర్జీ ఒప్పందంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న పట్టాభిరామ్

గత ప్రభుత్వం యూనిట్‌కు రూ.5.12కు ఒప్పందం

తాము రూ.4.60కే కుదుర్చుకున్నామని వెల్లడి

ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర ఖజానాకు రూ.2,719 కోట్ల ఆదా

ప్రజాధనం ఆదా చేయడం జగన్‌కు నేరమా అని ప్రశ్న

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 6)**

యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందం విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గత ప్రభుత్వం కంటే తక్కువ ధరకే తాము ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్ర ఖజానాకు రూ.2,719 కోట్లు ఆదా చేశామని ఆయన స్పష్టం చేశారు. జగన్ రెడ్డి బుద్ధి ఎలాంటిదో ప్రజలు తెలుసుకోవాలి.. వాస్తవాలను గ్రహించాలని అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

గత వైసీపీ ప్రభుత్వం 2022 నవంబర్ 24న యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థతో యూనిట్‌కు రూ.5.12 చొప్పున ఒప్పందం కుదుర్చుకుందని, తాము అధికారంలోకి వచ్చాక దానిని యూనిట్‌కు రూ.4.60కే సవరించి, తద్వారా రూ.2,719 కోట్లు ఆదా చేశామని పట్టాభిరామ్ వివరించారు. వైసీపీ నేతలు తమ కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారంతా ‘జైల్‌మేట్స్’ అని, మళ్లీ అక్కడికే వెళతారని వ్యాఖ్యానించారు.యాక్సెస్ రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందాలపై జగన్ రెడ్డి పకోడి ఛానెల్, కరపత్రికలో విషం చిమ్ముతూ అబద్దాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా రూ. 2,719 కోట్లు తగ్గించడం జగన్ రెడ్డికి నేరమా? అని ప్రశ్నించారు. రకరకాల కుంభకోణాల్లో వైసీపీ నేతలు తిన్నదంతా బయటకు వస్తుందని.. జగన్ రెడ్డికి గతంలో ఆత్మగా వ్యవహరించిన వ్యక్తికి నేడు పట్టిన గతే జగన్ రెడ్డికి కూడా త్వరలో పడుతుంది.. వారందరూ త్వరలోనే జైల్లో సంతోషంగా కలుసుకొని కబుర్లు చెప్పుకోవచ్చని పట్టాభి ఎద్దేవా చేశారు.ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీఈఆర్సీ) -మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

# రూ.1కే విద్యుత్ సరఫరా..

యూనిట్ విద్యుత్‌ను కేవలం రూపాయికే సరఫరా చేయాలని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన వాతావరణం ఉందని ప్రభుత్వం వివరించింది. విశాఖపట్నం, తిరుపతి, శ్రీసిటీ, నెల్లూరు, కడప, అనంతపురం వంటి ప్రాంతాల్లో ఇప్పటికే ఎలక్ట్రానిక్ క్లస్టర్లు ఉన్నాయని గుర్తు చేసింది. నైపుణ్యం కలిగిన యువత, ప్రభుత్వ అనుకూల విధానాలు, మెరుగైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ వంటివి పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నాయని ప్రభుత్వం తెలియజేసింది. ఈ సమగ్రమైన ప్రోత్సాహకాలతో కూడిన నూతన పాలసీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# పూర్తి సహకారం అందిస్తాం: ప్రధాని మోదీకి ఖతార్ అమీర్ షేక్ తమీమ్ హామీ

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 6)

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఖతార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో భారత ప్రజలకు తమ పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్ ద్వారా సంభాషించి, ఈ మేరకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీ మధ్య జరిగిన సంభాషణలో పహల్గామ్ ఉగ్రదాడి ప్రధానంగా చర్చకు వచ్చింది. ఈ దాడిని ఖండించిన అమీర్, ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి తమ దేశం సంపూర్ణ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు భారత్ చేసే అన్ని ప్రయత్నాలకు పూర్తి సహకారం ఉంటుందని ఆయన ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. ఈ కష్టకాలంలో ఖతార్ అమీర్ చూపిన సంఘీభావానికి, అందించిన మద్దతుకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరు దేశాల నేతలు తమ సంభాషణ సందర్భంగా భారత్-ఖతార్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్న తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఖతార్ అమీర్ భారత పర్యటన సందర్భంగా తీసుకున్న కీలక నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలనే సంకల్పాన్ని కూడా వారు పునరుద్ఘాటించారు.

# యుద్ధ సన్నద్ధత పెంచుదాం

చేయాలనే అంశంపై మాక్‌డ్రిల్ చేయాలని పేర్కొంది. కీలకమైన కర్మాగారాలు, ఇతర వ్యవస్థల్ని బయటకు కనిపించనివ్వకుండా చేయగలగడమ్మ్ హుటాహుటిన ప్రజల్ని తరలించే మార్గాలను సిద్ధం చేయడంపై ప్రణాళికల్ని తాజాపరచాలని సూచనలు చేసింది. సంక్లిష్ట, సరికొత్త సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో పౌరరక్షణ సన్నద్ధత పూర్తిస్థాయిలో ఉండాలని పేర్కొంది. బంకర్లు, కందకాలను శుభ్రపరచుకోవాలని తెలిపింది. పాకిస్థాన్ సైతం అణుబాంబు బూచి చూపుతూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. క్షిపణి పరీక్షలతో కవ్వింపులకు పాల్పడుతోంది.

**జమ్మూ శివారులోని అఖ్నూర్ వద్ద నిర్మించిన డ్యామ్ నుంచి నీటి విడుదల నిలిపివేయడంతో రాళ్లు తేలిన చినాబ్ నది**

**హాట్‌లైన్, కమ్యూనికేషన్లు జాగ్రత్త**

పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార దాడులు చేయొచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో హోంశాఖ స్పందన గమనార్హం. పాక్ ప్రతిదాడికి దిగితే ఏం చేయాలనేదానిపై ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తున్నట్లు కనబడుతోంది. హాట్‌లైన్, వాయుసేనతో రేడియో కమ్యూనికేషన్లు పనిచేసేలా చూసుకోవాలని, కంట్రోల్ రూంల పనితీరును సమీక్షించుకోవాలని కూడా ఆదేశించడం గమనార్హం. త్రివిధ దళాల ఉన్నతాధికారులు గత రెండ్రోజుల్లో ప్రధానితో భేటీ కాగా తాజాగా రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ ఆయనతో సమావేశమయ్యారు. నీటిసరఫరా పరంగానే కాకుండా ఆర్థికంగానూ పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. సింధు నదీజలాలను నిలిపివేయడంతో మొదలైన చర్యలు ఆ తర్వాత బగలిహార్ జలాశయానికి విస్తరించగా తాజాగా సలాల్ జలాశయం నుంచీ నీరు అందించకూడదని నిర్ణయించింది. పాకిస్థాన్‌కు నిధుల్ని నిలిపివేయాలని ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)కు కేంద్రం విజ్ఞప్తి చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత ప్రధాని మోదీతో ఫోన్లో మాట్లాడి.. ఉగ్రవాదంపై పోరుకు పూర్తి మద్దతు ప్రకటించారు. జపాన్ కూడా ఇదే మాట చెప్పింది. చైనా మాత్రం పాక్ పక్షాన ఉంటామంది. యుద్ధం పరిష్కారం కాదని, సంయమనం పాటించాలని భారత్-పాక్‌లకు ఐరాస సూచించింది.

**ఆరు ప్రాజెక్టులు వేగవంతం :** పహల్గాం ఉగ్రదాడిపై భారత్ నిశ్శబ్దంగా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. జలవిద్యుదుత్పత్తికి ఉద్దేశించిన బగలిహార్, సలాల్ జలాశయాల్లో తొలిసారిగా పూడికతీత పనులు చేపట్టింది. ఇలాంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో అరడజనుకు పైగా ఉన్నాయి. వాటిలోనూ పూడికతీత చేపడితే పాకిస్థాన్‌కు నీరు వెళ్లడం మరింత తగ్గుతుంది. జమ్మూకశ్మీర్‌లో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్రం నిర్ణయించింది. సింధు జలాల ఒప్పందం నిలిపివేయడంతో ఇప్పుడు పాక్‌తో సంబంధం లేకుండానే ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. జమ్మూకశ్మీర్ ప్రాంతంలో గతంలో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని కేంద్రం భావిస్తోంది. ఒప్పందం అమల్లో లేకపోవడం వల్ల పాక్‌తో సంబంధం లేకుండా మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని కేంద్ర జల సంఘం మాజీ అధిపతి కుష్వీందర్ వోహ్రా పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చినాబ్ నదిపై నిర్మించిన సలాల్ డ్యామ్. తాజాగా ఈ డ్యామ్ అన్ని గేట్లను మూసివేశారు

**ఆర్థికంగానూ అష్ట దిగ్బంధం! :** ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) అధ్యక్షుడు మసాటో కాందతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటలీలోని మిలన్‌లో సమావేశమయ్యారు. ఉగ్రవాద కార్యకలాపాలకు వేదికగా మారిన పాకిస్థాన్‌కు నిధుల కేటాయింపును తగ్గించాలని కోరినట్లు సమాచారం. అయితే ఈ వార్తలను ఆర్థికమంత్రిత్వ శాఖ ఆ తర్వాత తోసిపుచ్చడం గమనార్హం.

**పాక్ మరోసారి క్షిపణి పరీక్ష**

మరోసారి క్షిపణి ప్రయోగంతో పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. 'ఇండస్' కసరత్తులో భాగంగా భూతలం నుంచి భూతలంపైకి ప్రయోగించిన ఈ క్షిపణి 120 కి.మీ. దూరంలోని లక్ష్యాన్ని చేరుకోగలదు. బలగాల సన్నద్ధతను, కచ్చితత్వం సహా కీలక వ్యవస్థల పనితీరును ధ్రువీకరించుకోవడమే ఈ పరీక్ష లక్ష్యమని పాక్ తెలిపింది. పాక్ ప్రభుత్వ, సైనికాధికారులు వివిధ పార్టీలతో సమావేశం నిర్వహించి, తమపరంగా సన్నద్ధతను వివరించారు. భారత్ గనీ "దుస్సాహసానికి" ఒడిగడితే దానికి దీటైన సమాధానం ఇచ్చేందుకు అండగా నిలుస్తామని పార్టీలు హామీ ఇచ్చినట్లు డాన్ పత్రిక తెలిపింది.

**ఉద్రిక్తతలు చల్లారాలి: ఇరాన్ మంత్రి**

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చల్లారాలని పాక్‌లో పర్యటిస్తోన్న ఇరాన్ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఆకాంక్షించారు. రెండు దేశాల నడుమ మధ్యవర్తిత్వానికి తాను సిద్ధమని గతంలోనూ ప్రకటించిన ఆయన సోమవారం పాకిస్థాన్ చేరుకున్నారు. అధ్యక్షుడు జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌లతో సమావేశమయ్యారు. ఆయన గురువారం భారత్‌కు రానున్నారు. పాక్ విదేశాంగ మంత్రి ఇశాక్ దార్‌కు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ ఫోన్ చేశారు. ఉగ్రదాడితో తలెత్తిన రాజకీయ క్లిష్ట పరిస్థితులను పరిష్కరించే దిశగా సహకారం అందిస్తామని చెప్పారు.

**ఎల్‌వోసీ వెంబడి సైనిక చర్య!**

ఇస్లామాబాద్: భారత్ ఏ క్షణంలోనైనా నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వెంబడి సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ హెచ్చరించారు. దీనికి తాము తగినరీతిలో జవాబు ఇస్తామని విలేకరులకు చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం భారత ప్రధాని మోదీ ఈ ప్రాంతాన్ని అణుయుద్ధం అంచుకు నెడుతున్నారని ఆరోపించారు. ఖైబర్ పఖ్తుంఖ్వా, బలోచిస్థాన్‌లలో ఉగ్రవాదంతో భారత్‌కు సంబంధం ఉందని ఆడిపోసుకున్నారు. తమ దేశంపై ప్రతీకార చర్యలకు పాల్పడితే.. దీటుగా బదులిస్తామంటూ పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. భారత్ నుంచి దాడి జరిగిన వెంటనే తమ సైన్యం చురుగ్గా ప్రతిస్పందిస్తుందని వ్యాఖ్యానించారు. జాతీయ ప్రయోజనాలను, దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# త్వరలో జగన్ రెడ్డికి కూడా అదే గతి పడుతుంది

ఆదేశాల మేరకే ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్లపై నిర్ణయాలు తీసుకుంటోందని పట్టాభిరామ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం పాత విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏ) రద్దు చేస్తూ జీవో ఇచ్చి, కేంద్రం అక్షింతలు వేశాక, పలు కంపెనీలు కోర్టుకెళ్లాయని గుర్తుచేశారు. చివరికి, 2022 ఆగస్టులో పాత ఒప్పందాలను కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి, అదే ఏడాది నవంబర్‌లో యాక్సెస్ సంస్థతో ఏపీఈఆర్సీ నిర్ణయించిన రూ.5.12 ధరకే పీపీఏ కుదుర్చుకుందని ఆధారాలతో సహా వివరించారు. తాము యూనిట్ ధరను రూ.4.60కి తగ్గించి ఒప్పందం చేసుకుంటే వైసీపీ నేతలు ఎలా ప్రశ్నిస్తారని సవాల్ విసిరారు. ప్రస్తుత మార్కెట్ ధరల కంటే ఎక్కువ రేటుకు పీపీఏ చేసుకున్నామన్నది అవాస్తవమని, ఫర్మ్ అండ్ డిస్పాచబుల్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల ధరల కంటే తాము చేసుకున్న పీపీఏ రేటు తక్కువేనని స్పష్టం చేశారు. బ్యాటరీ స్టోరేజ్ బాధ్యత, ఖర్చు డెవలపర్‌దేనని ఏపీఈఆర్సీ తీర్పులో స్పష్టంగా ఉందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం 2022-23లో సాయంత్రం పీక్ అవర్స్‌లో యూనిట్‌ను రూ.11.78 వరకు, సగటున రూ.9.30కు కొనుగోలు చేసిందని, అలాంటిది తాము రూ.4.60కే ఒప్పందం చేసుకోవడం తప్పా అని నిలదీశారు. చంద్రబాబు రాష్ట్ర హితం కోసమే ఆలోచిస్తారని, ప్రజలపై భారం మోపకుండా పాలన చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పట్టాభిరామ్ పేర్కొన్నారు.

# రేషన్ కార్డులు లేనివారికి శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 6)

ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు లేని వారికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేపటి (మే 7) నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. దీంతో పాటు, ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు కూడా వీలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డులలో సభ్యుల చేరిక, తొలగింపు, చిరునామా మార్పులు, కార్డుల విభజన వంటి సవరణలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. రేషన్ కార్డులలో మార్పుల నిమిత్తం ఇప్పటికే 3.28 లక్షల దరఖాస్తులు అందాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, తగిన మార్పులు చేపట్టనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, ప్రభుత్వం జారీ చేయనున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల గురించి మంత్రి వివరిస్తూ, "ఈ కార్డులు క్యూఆర్ కోడ్ సెక్యూరిటీ ఫీచర్‌తో వస్తాయి. గతంలో మాదిరిగా ప్రభుత్వాధినేతల ఫోటోలు లేకుండా, కేవలం ప్రభుత్వ అధికారిక చిహ్నంతోనే ఈ స్మార్ట్ కార్డులను జారీ చేస్తాం" అని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు స్పష్టంగా కనిపించేలా కార్డుల రూపకల్పన ఉంటుందని, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా గత ఆరు నెలల రేషన్ తీసుకున్న వివరాలు తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నెల రోజుల పాటు కొనసాగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. అర్హులైన పౌరులు తమ సమీపంలోని గ్రామ లేదా వార్డు సచివాలయాలను సందర్శించి, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ నెల నుంచి కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే 95 శాతం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయిందని, ఈ-కేవైసీ పూర్తి చేసుకున్న వారు కార్డుల్లో మార్పుల కోసం కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి వాట్సాప్ గవర్నెన్స్ విధానం ద్వారా కూడా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా, దేశంలో ఎక్కడైనా రేషన్ సరుకులు పొందేందుకు వీలు కల్పించినట్లు ఆయన గుర్తుచేశారు.

# కిశోర వికాసం వేసవికాలం సెలవులు

## రుతుక్రమం- పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం సూపర్వైజర్ యం నాగలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 6)

మండలంలోని కరేడు సెక్టార్‌లోని ఆత్మకూరు పంచాయతీ ఆత్మకూరు-1 అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం రోజున 11 నుండి 14 , 15 నుండి 18 సంవత్సరములు కిశోరీ బాలికలకు రుతుక్రమం-పరిశుభ్రత, రుతుస్రావం, అపోహలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యవంతమైన కుటుంబానికి ఆరోగ్యవంతమైన తల్లి, కౌమార బాలబాలికలకు ప్రత్యేక వైద్యశాలలు మరియు ప్రతి బాలిక, మహిళ రుతుక్రమంలో పాటించవలసిన జాగ్రత్తలు, పరిశుభ్రత సానిటరీ, పాడ్స్ ఉపయోగం గురించి సూపర్వైజర్ ఎం. నాగలక్ష్మి కిషోర్ బాలికలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆత్మకూరు సర్పంచ్ నాలం. గోవిందమ్మ, ఎం ఎస్ కె అనుష, ఏఎన్ఎం రవణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు ఇందిరావతి, వెంకటరత్నం, సుజాత, శేషమ్మ, తల్లులు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సీహెచ్ఐవోల దీక్షలు న్యాయదేవత వేషధారణలో నిరసన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమ్యూనిటీ హెల్త్ అధికారులు చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అండ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా వేతనాలకు ఎన్నో ఇబ్బందులు పడుతూ పోరాటాలు చేస్తూ విధులు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతున్నాము అని, నిబంధనలు పక్కాగా ఉన్నా అమలు చేయ డంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు, నిర్దిష్టమైన జాబ్ చార్ట్‌ను, 23% జీతం పెంపుదల, క్లినిక్ ల అద్దె బాకయిలు, పెండింగ్ ఇన్సెంటివ్, క్లినికుల శుభ్రం చేసేందుకు కంటిన్జెంట్ వర్కర్ ను ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు. అలాగే జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కలెక్టరేట్ వద్ద వినూత్నంగా న్యాయదేవతకు వారి సమస్యల పరిష్కారానికి రిప్రజెంటేషన్ అందించి వినూత్నంగా ప్రదర్శన చేశారు... ఈ కార్యక్రమంలో ఏపీ ఎంసీఏ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు జీవనజ్యోతి, జిల్లా సెక్రెటరీ ప్రసన్న, రమేష్, దీప్తి ,కామేష్ రామాంజనేయులు పాటు జిల్లాలోని 530 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన గ్రంథపాలక సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 6)

ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం రోజున విద్యార్థులతో ముందుగా నీతి కథలు చదివించి అనంతరం పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలికితీసే క్రమంలో కుందుడు గుమ్మ అనే ఆటలు ఆడిపించారు. అనంతరం గ్రామంలోని ఇద్దరు బాలికలు ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షలలో మండలంలోనే ఎక్కువ మార్కులు సాధించిన ఉలవపాడు సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి కందుల పూజితా నాగశ్రీ (584), ఉలవపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నాగళ్ళ కాజల్ లక్ష్మీ ఆగర్వాల్ (568) మార్కులతో మండలంలో మంచి మార్కులు సాధించి వారి తల్లిదండ్రులకు,చదివిన పాఠశాలలకు , స్థానిక మన గ్రంథాలయానికి కూడా మంచి పేరు తీసుకొచ్చారు. ఆ ఇద్దరూ గ్రంథాలయంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొని గ్రంథాలయాన్ని ఎక్కువగా ఉపయోగించుకున్నారు. అందువలన వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె పెద్దనశెట్టి, రిటైర్ ఆర్టీసీ డిపో మేనేజర్, ఎన్ హరిబాబు పాల్గొని పిల్లలకు మంచి సందేశం అందించారు. చివరిగా ఇద్దరి పిల్లలను అభినందించి, అందరికీ సుగంధ పానీయాలు అందచేసినట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలిపారు.









# న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు

(షణ్ముఖ తెలుగు, మాచర్ల టౌన్, మే 6)



మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల సందర్భంగా స్థానిక భగవాన్ శ్రీ రామకృష్ణ వివేకానంద ధ్యాన మందిరంలో అసంఘటిత కార్మికులకు హక్కుల గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనగా ప్రతి ఒక్క కార్మికుడు తప్పనిసరిగా తమ హక్కులను గుర్తించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చేసే పనిలో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మీరు ఇన్సూరెన్స్ చేసిన మీకు కొంత డబ్బుప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం వస్తుందని తద్వారా మీ కుటుంబానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మీ కార్మికులకు ఏదైనా సమస్యలుంటే మా మండలా న్యాయ సేవ కమిటీ వారి దగ్గరకు వస్తే మీ అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది జీవీ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు మూలంగా అనగా 1886 సంవత్సరంలో చికాగోలో కార్మికులపై జరిగినటువంటి కాల్పుల్లో ఎంతోమంది వీరమరణం పొందారని ఆ సంఘటన వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు సెలరేగి తద్వారా యూనియన్ ఏర్పడి ప్రతి సంవత్సరం మే 1వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నారని, కాబట్టి మీరందరూ ఆ కార్మిక హక్కుల గురించి తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మే ఒకటో తేదీ నుండి ప్రతిరోజు మా మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంగళవారం మాచర్లలో సివిల్ సప్లై గోడౌన్ లో పనిచేసే కార్మికులకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్క కార్మికుడు గుర్తింపు కార్డుని పొందాలని ఆ గుర్తింపు కార్డు ద్వారా మీరు విద్య, వైద్యం, ఆడపిల్లల యొక్క పెళ్లిళ్లు, బ్యాంకు రుణాలు, అన్ని రకాల సౌకర్యాలని మీరు మీ యూనియన్ ద్వారా పొందవచ్చని గోవిందరెడ్డి తెలిపారు .అంతేకాకుండా అందరూ ఒక యూనియన్ గా ఏర్పడితే మీ హక్కులను సాధించుకోవడం చాలా సులభతరం అవుతుందని కావున అందరూ యూనియన్ గా ఏర్పడి గుర్తింపు కార్డును పొందాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు మీ సంపాదించిన సొమ్మును చెడు అలవాట్లకు ఉపయోగించుకోకుండా వాటిని కొంత ఇన్సూరెన్స్ ద్వారా, వేరే బ్యాంక్స్ ద్వారా కానీ పోస్ట్ ఆఫీస్ ద్వారా గాని మీరు ఆ సొమ్మును పొదుపు చేసుకోవాలని భవిష్యత్తులో మీ కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు అని గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గోడౌన్ లో పనిచేసే కార్మికులు అందరూ పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 07.05.24
బుధవారం



# చిన్న విషయానికే చంద్రబాబు జైలు వరకు వెళ్ళింది

కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల వ్యాఖ్య

4

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పిల్లలకు సమ్మర్ స్పోర్ట్స్, గేమ్స్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం






చిన్నారులు క్రీడాతత్వాన్ని, పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

తల్లిదండ్రులు పిల్లల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికితీసి ప్రోత్సహించాలి

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంప్ - 2025 ను మంగళవారం జిల్లా ఎస్పీ ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ప్రారంభించారు. ఈ క్యాంపులో భాగంగా మొదట జిల్లా ఎస్పీ ఫుట్ బాల్ ప్రారంభించారు. జిల్లా ఎస్పీ స్వయంగా పిల్లలతో కాసేపు టాగ్ వార్ ఆడి అలరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలకు మానసిక ఉల్లాసం, క్రీడల ఆసక్తితో పాటుగా వివిధ క్రీడల పట్ల నైపుణ్యతపెంపొందించేందుకు ప్రతి సంవత్సరం సమ్మర్ హాలిడేస్ లో ఈ క్యాంపును నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం మే 6 నుంచి జూన్ 5 వరకు నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 6.30 నుంచి 8.30 వరకు అలాగే సాయంత్రం 4.30 నుండి 6.30 వరకు(ఎండ త్రీవత బట్టి సమయం మారవచ్చు) చాల రకాల ఆటలు జరుగుతాయని, ఈ సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనేందుకు పోలీస్ పిల్లలు, ఇతర విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో పిల్లల కోసం ఒక ప్రత్యేకమైన , ఉత్సాహభరితమైన అనుభవాన్ని అందించడానికి ఈ క్యాంపు ఏర్పాటు చేయటం జరిగిందని, ఆటలు , క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని, అవి శారీరక మరియు మానసిక అభివృద్ధికి చాలా ముఖ్యమైనవి అని, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు , ఓటమిని స్వీకరించే గుణం వంటి ఎన్నో విలువైన విషయాలను క్రీడల ద్వారా నేర్చుకోవచ్చునని , కొత్త స్నేహితులను పొందవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రణాళిక ప్రకారం తమకు నచ్చిన ఆటల్లో నేర్పరులుగా తయారయ్యేందుకు సమ్మర్ కోచింగ్ క్యాంపులను వినియోగించుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతలను వెలికితీసేందుకు కృషి చేయాలన్నారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన వారిని ఆ దిశలో ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పిల్లలకు ఫిజికల్ ఫిట్నెస్ ఎంతో అవసరమని, క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం చేకూరుతుందన్నారు. పోలీసు కుటుంబాలలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమ్మర్ క్యాంపులో ఫుట్ బాల్, టగ్ అఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్, యోగా, ఇతర క్రీడలు అందుబాటులో ఉన్నాయి. ఈ క్యాంపు హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర పోలీస్ చిల్డ్రన్స్ కమిటీ ప్రెసిడెంట్, వివిధ రంగాలలోని నేషనల్ క్రీడాకారులు పిల్లలకు కోచింగ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్ఐలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

4

# వైద్యులు, సిబ్బంది పనితీరు పై పటిష్ట పర్యవేక్షణ అవసరం

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)

వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి హాజరవుతున్న సమయం, వారి పనితీరుపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఆయా ఆసుపత్రుల పర్యవేక్షకులు ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె ఆదేశించారు. జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యునిటీ ఆసుపత్రుల పనితీరుపై మంగళవారం ప్రకాశం భవనంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల వారీగా పనిచేస్తున్న సిబ్బంది - ఖాళీలు, రోజువారీ కార్యక్రమాలు, అందిస్తున్న సేవలు,





4

# అర్జీల పరిష్కారానికి జవాబుదారితనంతో పనిచేయాలి



జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)

రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పరిష్కారానికి పూర్తి బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమావేశమై రెవెన్యూ సదస్సు లు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) లో వచ్చిన అర్జీల పరిష్కారం, జిల్లా లో వివిధ ప్రాజెక్ట్ కు సంబంధించిన భూ కేటాయింపుల ప్రతిపాదనలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో ఎక్కువగా రెవెన్యూ సమస్యల పైనే అర్జీలు వస్తున్నాయని, వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లాలో గతంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులు మరియు పి జి ఆర్ ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై క్షేత్ర స్థాయి ఆడిట్ ను సక్రమంగా నిర్వహించాలన్నారు. అర్జీల పరిష్కారంలో భాగంగా క్షేత్ర స్థాయిలో ఎండార్స్మెంట్ వేసిన వాటిని పరిష్కారం చూపిన విధానం సక్రమంగా ఉందా లేదని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించాలన్నారు. ముఖ్యంగా రీ ఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా ఎండార్స్మెంట్ చేశారా లేదా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్, డివిజనల్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో సంబంధిత అర్జీదారులు సంతృప్తి చెందారా లేదా పరిశీలన చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో నెలకొని వున్న రెవెన్యూ సమస్యల వివరాలను, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామాల వారీగా నివేదికను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా లో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూ కేటాయింపులపై వచ్చిన ఆర్జీలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు క్షుణ్ణంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వెంటనే ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు, లక్ష్మిప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి బరద్వాజ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

అన్ని గ్రామాల్లో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలి

అధికారులు ప్రజలకు జవాబుదారీతనంగా పని చేయాలి

కొండపి నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 6)

వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అధికారులను ఆదేశించారు. మంగళవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, ఈపీఆర్డీవోలు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నీటి సరఫరా, విద్యుత్, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రెయిన్లు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి. పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. ఏ ఒక్క గ్రామంలో నీటి సమస్య ఉండకూడదు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించాలి. సైడ్ కాలువలు, డ్రెయిన్లలో పూడిక తీసి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. అన్ని గ్రామాల్లో ప్రతి నెలా 3 వ శనివారం (తరువాయి 4లో...)

# పిల్లలకు సమ్మర్ స్పోర్ట్, గేమ్స్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం














# వైద్యులు, సిబ్బంది పనితీరు పై పటిష్ట పర్యవేక్షణ అవసరం

ల్యాబరేటరీ, ఎక్స్ రే, స్కానింగ్, ఈసీజీ, బ్లడ్ బ్యాంకు, డయాలసిస్, విద్యుత్ జనరేటర్, మరమ్మతులు, ఇతర నిర్మాణ పనులు, ఎన్టీఆర్ వైద్య సేవ క్లయిమ్స్ పరిష్కార తీరు, తదితర అంశాలలో పురోగతి పై ఈ సందర్భంగా కలెక్టరు ఆరా తీసారు. సీఎస్ఆర్ కింద ఆసుపత్రులకు కావాల్సిన సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన సదుపాయాలను కల్పించడం పై తాను దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను, సిబ్బందిని సమర్ధంగా వినియోగించుకుంటూ రోగులకు మెరుగైన సేవలు అందేలా పర్యవేక్షించాల్సిన భాద్యత సంబంధిత ఆసుపత్రుల సూపరింటెండెంట్ లదే అని కలెక్టరు స్పష్టం చేసారు. పద్ధతి సరిగా లేని సిబ్బంది పై చర్యలు తెసుకోవాలని వారిని ఆదేశించారు. "విధులు నిర్వహించకుండా ఆసుపత్రికి వచ్చాము, ఎఫ్ఆర్ఎస్ వేసి వెళ్లిపోతాము అనే ధోరణితో ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలి. ముందుగా కౌన్సిలింగ్ ఇవ్వండి. అయినా పద్ధతి మార్చుకోకపోతే చూస్తూ మీరు ఊరుకోవద్దు. పై స్థాయి అధికారులనే ధిక్కరించే స్తాయిలో సిబ్బంది వుంటే మీరేం చేస్తున్నట్లు? ఇలాంటి వారి వల్ల మొత్తం వ్యవస్తే గాడి తప్పే అవకాశం ఉంది. ఇర్రెగ్యులర్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోండి" అని కలెక్టరు దిశా నిర్దేశం చేసారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం లో సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యం ఎంత మాత్రం సహించబోనని ఆమె హెచ్చ రించారు. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, డీఎంహెచ్వో టి. వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్, ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్న విషయానికే చంద్రబాబు జైలు వరకు వెళ్ళింది



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)

మీరిద్దరూ కూర్చొని మాట్లాడుకుంటే సమస్య పరిష్కారం అవుతోంది. మాట్లాడుకోకపోవడం వల్ల చిన్న సమస్య పెద్దదైంది. చివరకు చంద్రబాబు జైలు వరకు వెళ్ళిందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, జనసేన కార్పొరేటర్ రమేష్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఒంగోలు నగర కౌన్సిల్ సమావేశంలో జనసేన కార్పొరేటర్ రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బెదిరించుకొని పనులు చేయించుకున్నాం. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన తాము రిక్వెస్ట్ చేసినా పనులు చేయడం లేదని వాపోయారు. అదే సమయంలో చంద్రబాబు నాయుడు జైలులో ఉన్నప్పుడు తమ పార్టీ అధినేత నాటి ప్రభుత్వ ఆంక్షలను ఎదుర్కొని చంద్రబాబును కలిసి మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, ఇదేనా కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన తమకు ఇచ్చే గౌరవం అంటూ రమేష్ వాపోయారు. రమేష్ చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే దామచర్ల పై విధంగా వ్యాఖ్యానించారు.



# ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలి.అన్ని గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి. అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు చేపట్టాం. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తోందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.

# కూటమి ప్రభుత్వం 11 వేల కోట్ల భారీ కుంభకోణం

## కూటమి ప్రభుత్వం విద్యుత్ కొనుగోల్లలో చేసిన అక్రమాలను ఆధారాలతో బయటపెట్టిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

కూటమి ప్రభుత్వం 11 నెలలకే భారీ వ్యతిరేకతను మూట కట్టుకుందని, అధికారం చేపట్టిన నాటి నుంచి 11 నెలల్లో వరుస స్కామ్‌లతో టిడిపి నేతలు దోచుకోవడం మొదలెట్టారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయమని వైసిపి నేతలు ప్రశ్నిస్తుంటే.. కేసుల పేరుతో..వారి నోరు నొక్కేస్తున్నారని అన్నారు. కుటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ల్యాండ్,ఇసుక,లిక్కర్, సిలికా, ను టిడిపి నేతలు అడ్డగోలుగా దోచుకుంటూ వేల కోట్ల రూపాయల అక్రమార్జనే ద్యేయంగా చెలరేగిపోతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో 11 వేల కోట్ల అక్రమాలకు తెరలేపిందన్నారు. మే 2 వ తేది ఏపీ విద్యుత్ శాఖ అధికారులు యాక్సిస్ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందమే.. ఈ అవినీతికి బీజమన్నారు అన్నారు. ఇది భారతదేశంలో అతి పెద్ద స్కాం అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సెఖీ వద్ద యూనిట్ విద్యుత్ ను 2.49 పైసలకు వైసీపీ ప్రభుత్వం కొనుగోలు చేస్తే దాన్ని లక్ష కోట్ల కుంభకోణమని టిడిపి నేతలు నిందలు వేశారు. ఈరోజు టిడిపి ప్రభుత్వం యాక్సిస్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని యూనిట్ విద్యుత్తును 4.60 పైసలకు కొనుగోలు చేసి.. పేద ప్రజలపై 11 వేల కోట్ల అదనపు భారం వేసింది అన్నారు. ప్రభుత్వంలోకి రాకముందు చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు పెంచబోము తగ్గిస్తాము.. అవసరమైతే తగ్గిస్తామని చెప్పి.. ఈరోజు ప్రజల మీదే భారం మోపుతున్నారని అన్నారు. ఈరోజు కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదలపై విద్యుత్ సర్ చార్జీల పేరుతో ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయలు వసులు చేస్తున్నారని మండిపడ్డారు. దీంతో 5000 రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చే వారికి..8000 రూపాయల బిల్లు వస్తుందన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం 4. 60 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేసి 25 సంవత్సరాలకు ఒప్పందం చేస్తుందని.. దీంతో రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి గారు రైతులకు పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని లక్ష్యంతో 7000 మెగావాట్ల విద్యుత్ ను 2.49 పైసలు అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి 25 సంవత్సరాలకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారని తెలియజేశారు. ఇంత మంచి ఒప్పందాన్ని కుదుర్చుకున్న జగన్మోహన్ రెడ్డిని అభినందించాల్సింది పోయి.. చంద్రబాబు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు. ఇప్పుడు టిడిపి ప్రభుత్వం యాక్సిస్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని విద్యుత్ సంస్థలు ఎక్కడ వ్యతిరేకిస్తారో అన్న.. భావనతో టిడిపి ప్రభుత్వం 108 సెక్షన్ ను తీసుకువచ్చి దీన్ని కచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఇది 11 వేల కోట్ల అతిపెద్ద కుంభకోణమని.. దుయ్యబట్టారు. అదే నెల మే 2 వ తేదీన కేంద్ర




ప్రభుత్వ సంస్థ సెకి.. రిలయన్స్ ఎనర్జీతో ఒప్పందం కుదుర్చుకొని.. యూనిట్ విద్యుత్తును 3.40 పైసలకే కొనుగోలు చేసిన విషయం తెలీదా అని ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలకు చెందిన డిస్కంల్ నష్టాల్లో ఉంటే.. జగన్మోహన్ రెడ్డి గారు.. 47, 800 కోట్ల రూపాయలను డిస్కములకు చెల్లించి.. వాటిని ఆదుకున్నారని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం డిస్కములకు కేవలం 13,250 కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించిందన్నారు. రైతులకు సంబంధించి 8840 కోట్ల విద్యుత్ బకాయిలను టిడిపి ప్రభుత్వం.. చెల్లించకుండా వదిలేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని చెల్లించడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వ సమయంలో డిస్కం లు 86 వేల కోట్ల రూపాయలు అప్పులు ఉండగా.. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. కేవలం 29 వేల కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు ఉన్నాయన్నారు.

**టీడీపీ లో జరుగుతున్న వరుస కుంభకోణాలు**

**ఇసుక కుంభకోణం:** గత వైసిపి ప్రభుత్వం లో 80 లక్షల టన్నుల ఇసుక స్టాక్ పెట్టుకుంటే .. ఈరోజు కూటమి ప్రభుత్వ నేతలు దాన్నంతా దోచుకొ తిన్నారని మండిపడ్డారు.

**మద్యం మాఫియా :** ఈ రోజు 24 గంటలు 365 రోజులు మద్యం... బెల్ట్ షాపులు, పెరిగిపోయి.. మద్యం షాపుల్లో పరిమిట్ రూములు ఏర్పాటు చేసి.. సమయం సందర్భం లేకుండా విచ్చలవిడిగా..24 గంటలు మద్యాన్ని సరఫరా చేస్తూ.. ఏపీని మద్య ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్నారని ఆరోపించారు. మద్యం మహమ్మారి కారణంగా పేద ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయి.. కుటుంబ కలహాలు ఏర్పడి.. అల్లాడిపోతున్నారని అన్నారు. కేవలం నాలుగైదు నెలల్లోనే.. నెల్లూరులో 25 మర్డర్లు జరిగాయన్నారు. మైనింగ్ మాఫియా: నెల్లూరులో మరోపక్క మైనింగ్ మాఫియా కూడా రెచ్చిపోతుందన్నారు. ఒక్క ఇసుక లారీని పట్టుకుంటే.. లక్ష రూపాయలు బహుమతి ఇస్తా అన్న మంత్రి.. టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.. 3 లారీలను పట్టుకున్నారు కదా.. ఆ విషయం మంత్రికి గుర్తులేదా అని ప్రశ్నించారు. అమరావతి కాంట్రాక్ట్ సిండికేట్ : అమరావతిలో కూడా రాజధాని పేరిట 15 వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తే.. 8% 1200 కోట్లు కమిషన్ల రూపంలో కూటమి నేతలు దోచుకున్నారని మండిపడ్డారు. ఊర్సా కుంభకోణం: ఉర్స భూ కుంభకోణం ఈమధ్య వార్తల్లోకి ఎక్కిందన్నారు.

ఈ ఉర్సా భూకంభకోణం 3 వేల ఎకరాల భూమిని..కూటమి ప్రభుత్వం ఎకరా 99 పైసలకు అప్పనంగా కట్టబెట్టి.. ముడుపులు దండుకున్నారని దుయ్యబడ్డారు. అమరావతి ల్యాండ్ కుంభకోణం: కూటమినేతలు రాజధాని పేరుతో.. 77 వేల ఎకరాలను సేకరించి.. రాజధాని లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇక బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీకి.. ఇచ్చే పథకాల్లో కూడా అవినీతి.. చోటు చేసుకుంటుంది అన్నారు. బీసీ మహిళల కుట్టు మిషన్ల కుంబకోణం: బీసీలకు సంబంధించి..లక్ష మందికి కుట్టుశిక్షణ, మిషన్ అందించేందుకు..230 కోట్ల.. లెక్కల్లో చూపి.. 170 కోట్లు దోచుకున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి పథకాన్ని ఎంతో ట్రాన్సపెన్సిగా అమలు చేశారని గుర్తు చేశారు. టిడిపి నేతలు ఈరోజు వారి వద్ద పనిచేస్తున్న వారికి.. స్కాములు పేరుతో దోచిపెడుతున్నారని మండిపడ్డారు. ఇదేమిటని ప్రశ్నిస్తున్న వైసీపీ నేతలపై తప్పుడు కేసులు బనాయించి.. వారిని అణిచివేయాలని చూస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా విద్యుత్ ఒప్పందానికి ఉపసంహరించుకొని ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని.. లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీనిపై న్యాయపోరాటం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, జంగం సెల్ రాష్ట్ర అధ్యక్షులు వావిలేటి ప్రసన్న, కార్పొరేటర్లు కరిముల్లా, నీలి రాఘవరావు, కామాక్షి దేవి, జయలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వర రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, వైసిపి యువజన విభాగం నాయకులు కిషన్, 11 డివిజన్ ఇన్ చార్జ్ మహేష్ యాదవ్,5 వ డివిజన్ ఇన్ చార్జ్ సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ మస్తాన్, యస్థాని, అలీం, పెంచలయ్య , తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే రైతుకు ప్రయోజనకరం ప్రజలకు ఆరోగ్యకరం

## ఖరీఫ్ యాక్షన్ ప్లానింగ్‌లో భాగంగారైతులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)



ఒంగోలు మండలం గోఆధారిత, సేంద్రీయ సాగుతో పండించే పంటల ఆహార ఉత్పత్తులతోనే మానవాళికి ఆరోగ్య రక్షణ అని ప్రకృతి వ్యవసాయ అన్నారు. కేపీపీ ఖరీఫ్ యాక్షన్ ప్లానింగ్‌లో భాగంగా మండలంలోని ఉలిచి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గురించి లాభాల గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి మాట్లాడుతూ రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంతో పండించే పంటలతో తయారుచేసే ఆహార ఉత్పత్తులు విషపూరితమై మనుషుల ఆరోగ్యం పై ప్రభావం చూపుతోందన్నారు. ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసి భవిష్యత తరాలకు ముప్పు కలిగించవద్దని సూచించారు. సేంద్రీయ సాగు చేసిన ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ విధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గురించి లాభాల గురించి వివరించారు. విఏఏ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి మహిళా రైతు ఇంటిదగ్గర స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకొని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ నరసింహారావు, టీడీపీ నాయకులు వెంకట శేషయ్య, సింగయ్య ,రామాంజనేయులు మాట్లాడడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని, రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయమే ప్రధానమవుతుందని, రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు రావాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా పీఎండీఎస్ విత్తన గుళికలు ఏ విధముగా చేసుకోవాలి అనేది రైతులకు చేసి చూపించారు. అనంతరం గ్రామంలో మూడు సంవత్సరాల నుంచి ప్రకృతి వ్యవసాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న రైతు వేణు ఆదిశేషయ్య ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమానికి గ్రామ రైతులు, సచివాలయ సిబ్బంది, వివోఏలు, ప్రకృత్తి వ్యవసాయ సిబ్బంది, ఐసిఆర్‌పిలు, మరియమ్మ, ఐశ్వర్య, నాని, కృష్ణవేణి, మన్మధ పాల్గొన్నారు.



## టెన్నిస్ కోర్ట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### పోలీస్ అధికారులు, సిబ్బంది శారీరక దృఢత్వం, మానసిక చురుకుదనం కలిగి ఉండటం చాలా అవసరం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)

పోలీస్ అధికారులు, సిబ్బంది ఫిట్‌నెస్, ఒత్తిడిని తగ్గించుకోవడానికి మంగళవారం జిల్లా ఎస్పీ ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నూతనంగా నవీకరించిన టెన్నిస్ కోర్ట్ ను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడికి గురయ్యే సిబ్బందికి శారీరక, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమన్నారు. ఈ నవీకరించిన టెన్నిస్ కోర్ట్ పోలీసు సిబ్బందికి ఒక మంచి విరామ ప్రదేశంగా ఉపయోగపడుతుందని, అధికారులు మరియు సిబ్బంది తమ సహచరులతో కలిసి ఆడుతూ, తమలోని ఒత్తిడిని తగ్గించుకోవచ్చునని, అంతేకాకుండా, వారి మధ్య స్నేహ బంధాన్ని మరింత బలపరుస్తుందని, జట్టు కృషిని ప్రోత్సహిస్తుందన్నారు. ఇది శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా, మానసిక ఏకాగ్రతను, వ్యూహాత్మక ఆలోచనను కూడా మెరుగుపరుస్తుందన్నారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరూ మానసిక, శారీరక ఆరోగ్యంతో ఉండాలని, ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్యలు, ఫిట్నెస్ సమస్య ఉన్నా తమను సంప్రదించవచ్చని, పోలీస్ క్లినిక్ డాక్టర్స్ మరియు ఫిట్నెస్ నిపుణుల సాయంతో తగిన సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సిబ్బంది సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాల్గో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ కందికట్ల రాజేశ్వరి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

భారత్ నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, ధృఢమైన నాయకత్వం, విస్తృత ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా', 'స్టార్ట్ అప్ ఇండియా' వంటి మార్గదర్శక కార్యక్రమాలే ఈ గొప్ప విజయానికి మూలాధారాలనీ, 2025 నాటికి భారత్ జపాన్‌ను అధిగమించి నాలుగవ స్థానాన్ని సంపాదించబోతోంది. ఇది ప్రతీ భారతీయుడికి గర్వకారణం. 2028 నాటికి మూడవ స్థానం కూడా సాధ్యం కావచ్చు. ఇది నూతన భారతానికి బలమైన గుర్తింపు" అని ఆమె స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితంగా దేశవ్యాప్తంగా స్పష్టమైన అభివృద్ధి కనిపిస్తున్నదని తెలిపారు. ఆర్థిక శక్తిలో భారత్ ఎదగడం వల్ల, ప్రపంచదేశాల్లో మనకు మరింత ప్రాధాన్యత లభిస్తున్నదని ఆమె అభిప్రాయపడ్డారు.

## డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ నేరాల నియంత్రణకు కట్టడి

### డీఎస్పీ బాల సుబ్రమణ్యం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 6)

నెల్లూరు జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు, ట్రాఫిక్, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ , ఇతర పోలీసింగ్ అవసరాల కోసం ఇండో సోల్ కంపెనీ వారు నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ సూచనలతో కందుకూరు డిఎస్పి కార్యాలయంలో డీఎస్పీ బాల సుబ్రమణ్యంకి అత్యాధునిక సాంకేతికతతో కూడిన డీజెఐ ఏఐఆర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందచేశారు. నెల్లూరు జిల్లాలో కందుకూరు డివిజన్ పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని డి.ఎస్.పి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను గుడ్లూరు సర్కిల్ ఆఫీస్‌కు డీఎస్పీ అందచేశారు. కందుకూరు డిఎస్పి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణలో, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సిబ్బందికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ డ్రోన్ కెమెరా అధిక రిజల్యూషన్ కలిగిన చిత్రాలు ,వీడియోలను తీయగలదని, దీని ద్వారా విస్తృతమైన ప్రాంతాలను నిఘా ఉంచడానికి, నేరస్థలాలను పరిశీలించడానికి మరియు ట్రాఫిక్ ను పర్యవేక్షించడానికి వీలవుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలకు అవకాశం ఉన్న శివారు/నివాసిత ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడకు డ్రోన్లను పంపి నిఘా ఏర్పాటుచేశామన్నారు. వీవీఐపీలు, వీఐపీల బందోబస్తుల్లోనూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల సాయంతో పర్యవేక్షిస్తున్నామన్నారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాలు ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు వీటిని వినియోగిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందన్నారు. దీని ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు సర్కిల్ సిఐ మంగరావు, ఎన్ వెంకట్రావు ఇండో సోలార్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.







## 10న భోగనంపాడు గ్రామంలో అంకమ్మ తల్లి తిరునాళ్లు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 6)

మండలంలోని భోగనంపాడు గ్రామంలో అంకమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా 7వతేదీన బుధవారం అంకురార్పణ, 8వ తేదీనా గురువారం సాగుబడి, 9వ తేదీన శుక్రవారం గ్రామోత్సవం, 10వ తేదీన శనివారం శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల, 11వ తేదీన ఆదివారం పొంగొళ్ళు జరుగుతాయని భోజనం పాడు గ్రామంలోని దేవస్థానం కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని భక్తులు ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

## నెల్లూరు జిల్లాలో ఆగని హత్యలు భయాందోళనలో ప్రజలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

గత కొన్ని రోజుల నుండి ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో వరుస హత్యలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నగరంలో ఇటీవల చోటు చేసుకున్న జంట హత్యలు కొద్ది రోజుల క్రితం కావలి మండలం లో ఓ పార్టీ కార్యకర్త హత్య, రెండు రోజుల క్రితం బుజిబుజ నెల్లూరులో మహిళా హత్య తో పాటు జిల్లా వాసుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరస హత్యలపై జిల్లా ఎస్పీ కొన్ని రోజుల కిందట ఇద్దరు సిఐలు పై వేటు వేసిన విషయం తెలిసిందే. అయినా హత్యలు ప్రతినిత్యం జిల్లాలో ఎక్కడో చోట జరుగుతూనే ఉన్నాయి. దీనిపై ఏమాత్రం చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే మరి.

## షైనింగ్ స్టార్ భార్గవికి మంత్రి స్వామి చేతుల మీదుగా సత్కారం






(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 6)

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ఎస్ఎస్సి ఫలితాలలో అత్యధిక మార్కులతో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన టంగుటూరు మండలం ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పుట్టా సాయి వెంకట భార్గవి 595/600 మార్కులుని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ పేరిట గౌరవించుకుంటు న్నామని, వేసవి సెలవులకు ముందే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, విద్యార్థి కిట్లు,తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేసి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రూ.1016ల నగదు బహుమతిని మంత్రి చేతుల మీదుగా విద్యార్థిని భార్గవికి అందజేశారు. కార్యక్రమంలో తెలుగు నాటి జిల్లా తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చెరుకూరి పూర్ణచంద్రరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు అగ్రిబోయిన రాంబాబు, కార్యదర్శి యనమల ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వర్‌రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అనిల్ అరెస్టు ఖాయం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అరెస్టు అవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మైనింగ్ తుది దశకు చేరుకుందన్నారు. ఇదే కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఏ క్షణమైనా అరెస్ట్ అయ్యే అవకాశం ఉందన్నారు. వైసిపి ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టే అవకాశం లేదన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇప్పటికే గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి పై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాల సిద్ధమైందన్నారు.

## మే 20న జరిగే కార్మిక, కర్షక జాతీయ సమ్మె జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 6)

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక కష్టజీవులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా మే 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు ఇచ్చారు. మంగళవారం పొదిలి విశ్వనాథపురంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దేశ ప్రజలు త్యాగాలతో సృష్టించకున్న ప్రభుత్వ రంగ సంస్థలనీటిని మోడీ ప్రభుత్వం అడ్డగోలుగా కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈపాటికే పోర్టులు, విమానాశ్రయాలు, కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల అమ్మకం, ఎల్ ఐ సి లాంటి సంస్థల్లో 100% వాటాల అమ్మేశారని అన్నారు. రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లను కొంత భాగం ప్రవేటు వారికి అప్ప చెప్పారని అన్నారు. గత 70 ఏళ్ల కాలంలో దేశ ప్రజలు రక్త మాంసాలతోటి వీటిని సృష్టించుకున్నారని ఆయన తెలిపారు. ఇవన్నీ అత్యంత చవకగా అంబానీ ఆధానీ లాంటి కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నారని అన్నారు. వీరోచిత పోరాటాలతో కార్మిక వర్గం సాధించుకున్న హక్కులు చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్లు గా కుదించారని విమర్శించారు. మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలుగా ఉన్న గ్రామీణ ప్రాంతాలను, వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అనుసరిస్తున్నారని అన్నారు. రైతు ఆదాయాన్నిరెట్టింపు చేస్తామని చెప్పి వారి ఆత్మహత్యలు రెట్టింపు చేసే విధానాలు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. పంటలకు కనీస మద్దతు ధరల చట్టం కావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని ఢిల్లీ నడి వీధుల్లో పోరాడుతున్న రైతాంగ ఉద్యమ నేతలకు రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చి దాన్ని విస్మరించారని అన్నారు. గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచి పేదల జీవితం పై దెబ్బ కొడుతున్నారని అన్నారు. దేశ ప్రజలకు కొనుగోలు శక్తి పెరగాలన్నా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలన్నా, ఆర్థిక వ్యవస్థ సంక్షోభం నుండి మెరుగుపడాలన్న గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించటమే మేలైన మార్గమని అనేకమంది ఆర్థిక వేత్తలు చెబుతున్న మాటలు మోడీ ప్రభుత్వం చెవికి ఎక్కించుకోకపోవడం విచారకరమని అన్నారు. ఉపాధి హామీకి ఏడాదికి 200 రోజులకు పనిని పెంచాలని కనీస వేతనం 600 ఇవ్వాలి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. మే 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గ్రామీణ ప్రాంతాల్లో రైతు కూలీలను సమీకరించి రాస్తారోకోలు, నిరసనలు నిర్వహించాలని వ్యవసాయ కార్మికులకు అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, కేజీ మస్తాన్, జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, గుమ్మా బాలనాగయ్య ఉపన్యాసించారు.

### కిశోర వికాసం - వేసవి సెలవులు
### రుతుస్రావం - పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 6)**

మండలంలోని వీరేపల్లి సెక్టార్ చాగల్లు-3 అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం కిశోర బాలికలకు రుతుస్రావం -పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ కిషోరీ బాలికలు రుతుక్రమ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతను ఏ విధంగా పాటించాలి, ఇబ్బందుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. కాటన్ బట్టలను విడాలని లేదంటే ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కిషోర్ బాలికలకు వీడియో రూపంలో చూపించడం జరిగింది. మహిళా పోలీస్ ఎన్. మాధురి కౌమార దశలో ఉన్నవారికి నెలవారి రుతుక్రమ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతిరోజు స్నానం చేయాలని జాగ్రత్తగా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎ విజయలక్ష్మి, ఎన్ ఎస్ కే ఎన్. మాధురి, అంగన్వాడి కార్యకర్తలు, నాగమణి, మాధవి, లలిత, కిషోరీ బాలికలు పాల్గొన్నారు.

## బాలికల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 6)**

మండల కేంద్రమైన పొన్నూరులో అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు 'కిశోరి వికాసం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆడపిల్లల ఉజ్వలమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిశోరి వికాసం పునః ప్రారంభం పునాది వేస్తుందన్నారు, బాల్యం నుంచి యుక్త వయసు వరకు ఎవరి నుంచీ మోసపోకుండా కిశోరి బాలికలకు అవగాహన కల్పించి, అనంతరం పిల్లలకు యువతకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై పూర్తిస్థాయిలో తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మండవ మురళీమోహన్, ఎం ఎస్ కె స్వర్ణలత, ఆశా నాగలక్ష్మి, కార్యకర్తలు మధురవాణి, రాధా, అవంతిక, ఎస్ కె గౌస్య, అంగన్‌వాడీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీలో జరుగుతున్న అవినీతి పై వినతిపత్రం అందజేత







**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 6)**

వైసీపీ కేంద్ర కార్యాలయ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ సూచనల మేరకు నియోజకవర్గంలోని బీసీ మహిళలకు పంపిణీ చేసే కుట్టు మిషన్లు కుట్టు మిషన్ల తరగతులలో జరుగుతున్న అవినీతిపై నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు ఆధ్వర్యంలో కొండపిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ ఏవో రామకృష్ణకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం కుట్టు మిషన్ల తరగతులను పరిశీలించి మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బచ్చుల కోటేశ్వరరావు, జిల్లా బూత్ కమిటీ కన్వీనర్ పుట్టా వెంకట్రావు, జిల్లా బీసీ సెల్ సెక్రటరీ తన్నీరు వీరనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యనమల మాధవి, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు వన్నూరు, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రావూరి ప్రభావతి, పర్చూరు సుబ్బయ్య, సుబ్బు, మిట్ట సాంబశివరావు, రామయ్య, నజీర్, కోడిపిల్ల ప్రసాద్, బాలిశెట్టి కొర్నేలు, రావులపల్లి శివకృష్ణ, బాబు రాజాబాబు, పారెళ్ళ అజయ్, పారెళ్ళ అరుణ్, మురగళ్ళ శేషు, బాలిశెట్టి యాకోబు, పొదిలి నరసింహ, దేవదాస్, యామవరపు బ్రహ్మయ్య, గోనుగుంట వీరాంజనేయ శర్మ, చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం

## తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రధానంగా చర్చ







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)**

ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా జరిగింది. ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎక్స్ ఆఫ్ జియో కౌన్సిల్ సభ్యులు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో 124 అంశాలను ఎజెండాగా రూపొందించి అధ్యక్షులు అనుమతితో సమావేశం ప్రారంభించారు. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. ఒకటి మంచినీటి సమస్య, రెండోది పారిశుధ్యం, పై ప్రధానమైన చర్చ సాగింది. మంచినీరు వేసవికాలంలో సరైన సమయానికి ప్రజలకు అందించడం లేదని కొందరు సభ్యులు తీసుకువచ్చారు. దానికి తోడు నీరు పరిశుభ్రంగా లేకుండా దుర్వాసన వస్తున్నాయి అని సభ్యులు మాట్లాడారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి వచ్చే నీరు కొంచెం పచ్చగా ఉండటం వల్ల ఇబ్బంది వచ్చిందని నీటిని వాడడానికి అనుకూలంగా ఉందా లేదా అంశంపై గుంటూరు ల్యాబ్ పంపించి పరీక్షించడం జరిగిందని వారు నివేదిక కూడా అందించారన్నారు. తాగటానికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పడం జరిగిందని అధికారులు సభ దృష్టికి తీసుకువచ్చారు. పారిశుధ్యం పూర్తిస్థాయిలో మెరుగు పడలేదని రోడ్లపై ఎక్కడ చెత్త ఉండకుండా ఉండాలని ఆదేశాలు అమలు కావట్లేదని ఎటు చూసినా చెత్త కనబడుతుందని అన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ఉండేందుకు పెద్దపెద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి వాటిల్లో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో చెత్త పన్ను వసూలు చేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని రద్దు చేస్తామని చెప్పి రద్దు చేశారని, అయితే నగరంలో చాలా ప్రాంతాలలో కొంతమంది ఆటోలు వేసుకొని తిరుగుతూ ఇంటింటికి 30 రూపాయల నుంచి 50 రూపాయలు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఇది మున్సిపాలిటీ అనుమతి ఇచ్చారా అని సభ్యులు ప్రశ్నించారు. అధికారులు స్పందిస్తూ అలాంటి అనుమతులు ఏమి ఇవ్వలేదని వారు స్వచ్ఛందంగా ఇళ్ళకి వెళ్లి చెత్తను తీసుకువెళతామని అన్నారు తప్ప ఎవరూ చార్జీలకు అనుమతి ఇవ్వలేదని చెప్పండి సభ దృష్టికి తీసుకువచ్చారు. అనధికారకంగా వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. అలాగే కోర్టు అనుమతులు ఉన్నప్పటికీ సమతా నగర్ ఎక్స్టెన్షన్లో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో పార్కు నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కౌన్సిల్ అనుమతి తీసుకొని నిధులు కేటాయించి టెండర్లు పిలిచి పూర్తిస్థాయిలో కోర్టు అనుమతులు ఉన్నప్పటికీ ఒంగోలు నగరపాల సంస్థ కమిషనర్ మర్చంట్ అసోసియేషన్ వారు ఇచ్చిన లేఖను తీసుకొని పార్క్ పనులు అభివృద్ధి చేయకుండా పక్కన పెట్టాడని జనసేన పార్టీ కౌన్సిలర్ మలగా రమేష్ కమీషనర్ వైఖరికి నిరసనగా గలమెత్తారు. దీంతో కొద్దిసేపు సభ అంగరంగ సాగింది. స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ కలగజేసుకొని వెంటనే పార్కు అభివృద్ధి పనులు చేపట్టాలని ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలని అనడంతో అధికారులు వెంటనే పనులు ప్రారంభిస్తామని సమాధానం చెప్పటంతో సమస్య సద్దుమణిగింది. గతంలో చేసిన పనులు కాంట్రాక్టర్లకు డబ్బులు రాని కారణంగా పనులు జరగటం లేదని సభ్యులు మాట్లాడటంతో గ్రీన్ ఛానల్ అమల్లోకి వస్తుందని అది వస్తే వెంటనే పనులు ప్రారంభించి వెంటనే బిల్లులకు కూడా అనుమతులు లభిస్తాయని అధికారులు ధ్రృష్టికి తీసుకొచ్చారు. ఎప్పుడూ లేని విధంగా 124 అంశాలు చర్చి పెట్టి చర్చలో సభ్యులందరూ పాల్గొనటం ఇదే మొదటి కౌన్సిల్ గా సభ్యులు అభివర్ణించారు. ప్రశాంతంగా సభ ముగియడంతో మేయర్ గంగాడ సుజాత ప్రజా ప్రతినిధులకు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# అజీజ్ ఆధ్యాత్మిక సాహిత్య సేవలు మరువలేనివి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)**

ఇటీవల దివంగతులైన షేక్ అజీజ్ సంస్మరణ సభ శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జున రావు ఆధ్వర్యంలో స్థానిక సీవీయన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో జరిగింది. తొలుత వివిధ రంగస్థల, సాహిత్య సంస్థల ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యదర్శి మిరియాల వెలుగొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఇస్లామ్, హిందూ మత ధర్మాలకు సమ ప్రాధాన్యత నిచ్చి ఇటు మసీదుల్లోను, అటు దేవాలయాల్లోను పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా సంగీత సాహిత్య పౌరాణిక నాటక రంగ కార్యక్రమాల నిర్వహణలో తను వంతు చేయూతనందించిన ఆధ్యాత్మిక సాహిత్య రంగ సేవకులు షేక్ అజీజ్ నేటి తరానికి ఆదర్శప్రాయులని అన్నారు. సిబిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఈదుపల్లి గుర్నాథరావు, కోడూరు రాధాకృష్ణలు మాట్లాడుతూ సీనియర్ క్లబ్ సభ్యులుగా ఎన్నో సేవలందించిన ఆయనకు అందరితో ప్రత్యేక అనుబంధం ఉందని ఆయన ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి క్లబ్ తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు రామిరెడ్డి నితిన్‌రెడ్డి, కోశాధికారి ఆరిగ వీర ప్రతాప్, కార్యవర్గ సభ్యులు కరేటి కిరణ్ బాబు, నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి, కనుమాల రాఘవులు లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, వివిధ సంస్థల ప్రతినిధులు మెడబలిమి సాంబశివరావు, అంగలకుర్తి ప్రసాద్, షేక్ మహబూబ్ జాన్ కొప్పోలు వెంకటేశ్వర్లు, గుంటూరు సత్యనారాయణ, పెద్దిశెట్టి సుబ్బారావు అయినంపూడి నరసింహం, అజీజ్ కుమారులు షేక్ షబ్బీర్, షేక్ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్లు అందరూ సమానమే అందరికీ సమానంగా పనులు కేటాయించాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)**

ఒంగోలు నగరపాలక సంస్థలో ఉన్న కార్పొరేటర్లు అందరూ సమానమేనని అందరికీ సమానంగా పనులు కేటాయించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అధికారులను



ఆదేశించారు. ఒంగోలు నగరం అభివృద్ధి చెందాలని లక్ష్యంతోనే పనులు చేయడం జరుగుతుందని నగరపాలక సంస్థలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే తెలియజేశారు. మంచినీరు తోపాటు పారిశుధ్యం పూర్తిస్థాయిలో మెరుగుపరిచేందుకు ఎక్కడకక్కడ కమిటీలు వేసి వాటి ద్వారా పర్యవేక్షించి సమస్యలు తలెత్తకుండా చూస్తామని తెలిపారు. పారిశుద్ధ్యం మెరుగుపడాలంటే ప్రస్తుతం 800 మంది పైగా కార్మికులు పనిచేస్తున్నారని, మచ్చుర్ కేంద్రాలలో పనిచేస్తున్నటువంటి సూపర్వైజర్లు సరిగా పర్యవేక్షణ చేయట్లేదని ఎవరైతే సరిగా పర్యవేక్షణ చేయరు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఎక్కడ కూడా కచ్చితంగా చెత్త లేకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని ఇలాంటి ఏదైనా పొరపాటు జరిగితే చర్యలు తప్పు వు అని అన్నారు. వేతనాలు తీసుకునేటప్పుడు పని కూడా సక్రమంగా చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు. పారిశుధ్య విభాగం పనులు మెరుగుపరుచుకునేందుకు అధికారులు ఒక ప్రణాళికను తయారు చేసుకొని పనిచేయాలని వారికి సూచించారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ 50 వేలకు పైగా ఓట్లు సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్కు ఉన్నాయని దానిని దృష్టిలో పెట్టుకొని నిధులు కేటాయింపులో 10% అదనంగా కేటాయింపులు జరపాలని కోరారు అభివృద్ధిలో అందరం భాగస్వాములై పనిచేసే మంచి పరిపాలన మంచి పారిశుధ్య పరిశుభ్రత ఉండే విధంగా నగరపాల సమస్యలు తీర్చిదిద్దానికి తమవంతు సహకారం అందిస్తారని అన్నారు.

# కిశోర బాలికలు అవగాహన కల్గి అందరికీ ఆదర్శంగా ఉండాలి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 6)**

కిశోరబాలికలు అవగాహన కల్గి ఉండి అందరికి ఆదర్శంగా నిలుస్తూ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ కె సుమతి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీఓ కాలనీ, 8వ వార్డు అంగన్‌వాడీ కేంద్రాల్లో కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతి బాలిక ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందే పౌష్టికాహారం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు అవగాహన కల్పించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు సుజాత, కార్యకర్తలు మల్లేశ్వరి, అంకమ్మ, సత్యవతి, విష్ణు ప్రియ, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.









## నేడు సోమశిల నుంచి నీరు విడుదల

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)**



నెల్లూరు జిల్లాలో రవి రెండో పంటకు సాగునీరు విడుదల చేయాలని, ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు సోమశిల జలాశయం నుంచి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా పూజల నిర్వహించి నీరు విడుదల చేస్తున్నట్లు నెల్లూరు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ మేరకు రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు.

# సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మరమ్మతులు వేగంగా పూర్తి చేయాలి




## హాస్టళ్లలో నూటికి నూరుశాతం సీట్లు భర్తీ చేయండి
## టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలి
## హాస్టళ్ల సంక్షేమ అధికారులు, వార్డెన్లకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

నెల్లూరు జిల్లాలో సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల మరమ్మతు పనులు ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల మరమ్మతులు, ఈ ఏడాది పదోతరగతి ఫలితాలు, అడ్మిషన్లపై జిల్లాలోని హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 64 హాస్టళ్లలో శ్లాబు, గోడల మరమ్మతులు, ఎలక్ట్రికల్, నీటిసరఫరా, కిటికిలు, తలుపుల మరమ్మతులు మొదలైన అత్యవసర పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.9.32 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పంచాయతీరాజ్‌శాఖకు 34, ఆర్‌అండ్‌బి శాఖకు 30 హాస్టళ్లను కేటాయించి త్వరగా పనులు పూర్తిచేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. వేసవి సెలవుల అనంతరం విద్యార్థులందరూ హాస్టళ్లకు తిరిగి వచ్చేలోగా ఈ పనులన్నీ పూర్తికావాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని వసతులు కలిగి వున్న హాస్టళ్లలో నూటికి నూరుశాతం విద్యార్థులు చేరేలా ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎఎస్‌డబ్ల్యుఓలకు సూచించారు.

**హాస్టళ్లలో నూటికి నూరుశాతం సీట్లు భర్తీ అయ్యేలా కృషి చేయండి : కలెక్టర్**

హాస్టళ్లలో నూటికి నూరుశాతం సీట్లు భర్తీ అయ్యేలా ఎఎస్‌డబ్ల్యుఓలు, వార్డెన్లు ప్రత్యేక యాక్షన్‌ప్లాన్‌తో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి ఎక్కువ మంది విద్యార్థులు హాస్టళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. సరైన వసతులు లేక తక్కువ విద్యార్థులున్న హాస్టళ్లను సమీపంలో మెరుగైన వసతులు కలిగి వున్న హాస్టళ్లతో అనుసంధానించాలని సూచించారు. జిల్లాలో సోషల్‌వెల్ఫేర్ హాస్టళ్లకు ప్రభుత్వం నిర్దేశించిన 5900 విద్యార్థుల సంఖ్యకు తక్కువ కాకుండా పూర్తిస్థాయిలో భర్తీ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

**పదోతరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి :** జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో ఈ ఏడాది సాధించిన పదోతరగతి ఫలితాలపై కలెక్టర్ ఆనంద్ సమీక్షించారు. కొన్ని హాస్టళ్లలో తక్కువ ఉత్తీర్ణతశాతం సాధించడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫలితాలు తగ్గడానికి గల కారణాలను తెలుసుకున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు మొదలైన మొదటి నెల నుంచే విద్యార్థులపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉంచాలని, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేయాలన్నారు. సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులకు వారికి అర్థమయ్యేలా ముందు నుంచే మెరుగైన బోధన అందించడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని, హాస్టల్ పిల్లలను మన ఇంట్లో పిల్లలవలె భావించి వారి ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఉద్బోధించారు. ఫెయిల్కైన విద్యార్థులందరూ టెన్త్ సప్లమెంటరీ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఎఎస్‌డబ్ల్యుఓలకు సూచించారు. ట్యూషన్లు పెట్టి సబ్జెక్టులవారీగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు జి.రామకృష్ణ ప్రసాద్, సుబ్బరాజు, హాస్టళ్ల సంక్షేమ అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.




## కోడిపందెం రాయుళ్లపై దాడులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 6)

మండలంలోని కరేడు గ్రామం రెడ్డిపాలెం శివారులో మంగళవారం కోడిపందాలు జరుగుతున్నట్టు రాబడిన సమాచారం మేరకు ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ తన సిబ్బందితో కోడిపందాలు జరుగుతున్న ప్రదేశం వద్ద దాడి చేశారు. ఈ దాడిలో పది మంది వ్యక్తులను, నాలుగు కోళ్లను, రూ.18,500 నగదును, 10 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలియజేశారు.

## అక్రమ మద్యందారుల పై పోలీసుల పంజా

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే ఖబర్దార్
### ఎస్ఐ నరసింహారావు




(షణ్ముఖ వెలుగు, కంభం ,మే 6)

కంభం మండలం జంగంగుంట్ల గ్రామంలో అక్రమ మద్యం నిల్వ వుంచిన సమాచారంతో ఎస్సై నరసింహారావు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దాడులు నిర్వహించి అక్రమ మద్యం కలిగిఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి నుండి 18 (180ఎంఎల్) క్వార్టర్ బాటిల్లను, 4 (650ఎం ఎల్)బీరు బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ అక్రమ మద్యం కలిగి ఉన్నా అమ్మినా తరలించినా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ








(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం,ఇంచార్జి, మే 6)

సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు ఆగస్టు 20 నుంచి 24 వరకు ఒంగోలులో జరగనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ యర్రగొండపాలెం మండల మహాసభ నిర్వహించారు. ఈ సభకు సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఇండియా పాకిస్తాన్‌కు మరో రెండు రోజులలో యుద్ధం ప్రారంభమవుతుంది. ఈ యుద్ధంలో ఎవరు మరణిస్తారో తెలియదు. దేశానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. ఈ నష్టాన్ని పూడ్చుకోవడానికి కొంత సమయం పడుతుందని ఆర్థిక శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారని అన్నారు. భారతదేశానికి పాకిస్తాన్ కు యుద్ధం జరుగుతే పాకిస్తాన్ మరో వంద సంవత్సరాలు అభివృద్ధి వెనక్కి వెళ్తుందని ఉన్నారు. యుద్ధం అనివార్యమైతే తప్ప యుద్ధానికి వెళ్ళటం అంత మంచిది కాదని, యుద్ధం వల్ల దేశం ఆర్థికంగా దివాలా తీస్తుంది. దేశంలోని ప్రజలు, సైన్యం నష్టపోతుంది. యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నం చేయండి సీపీఐ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుందన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను దేశంలో ఉండే బడా కార్పొరేట్ సంస్థలు, ఆదాని అంబానీ లాంటివారికి, ప్రపంచ కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఆయన వివరించారు. భారతదేశంలో వామపక్ష పార్టీలు అందరు కోరేది మీరు మావోయిస్టు పార్టీని అంతం చేస్తామనే పేరుతోటి ఆదివాసులు గిరిజనుల మీద దాడి చేసి కాల్చి చంపడం సరైన పద్ధతి కాదని అన్నారు. కాల్పులు ఉపసంహరించండి ఆదివాసులతో మావోయిస్టులతో చర్చలు జరపండి తద్వారా భారతదేశంలో శాంతిని నెలకొల్పండి అడవి ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనలకు రక్షణ కల్పించాలని ఆయన తెలిపారు. అడవి ప్రాంతంలో 400 మంది మరణించారు... ఇంకా కాల్పులు కొనసాగిస్తున్నారు. దేశాన్ని పాలిస్తున్న ప్రధానమంత్రి మోడీ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కష్టపడి సంపాదించిన సంపద ద్వారా మనం సృష్టించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను అత్యంత చౌకగా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ఉండే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ రంగానికి కట్టబెడుతున్నారని అన్నారు. అటవీ ప్రాంతంలోకి ఆరు లైన్ల రోడ్డు వేస్తున్నారు అక్కడ గిరిజనులకు వాహనాలు ఏమి ఉండవు నడిచి వస్తారు అటవీ ప్రాంతంలో ఉండే ఖనిజ సంపదను బయటికి తరలించడానికి ఇదేచ్ఛగా సంపదను దోచిపెట్టడానికి, ప్రభుత్వ సంపదను దోచిపెట్టి ఈ రోడ్లు వేస్తున్నారని ఆయన విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టుకు నాలుగువేలు కోట్లు కేటాయించలేని సీఎం చంద్రబాబు నాయుడు 84 వేల కోట్లతో పలకచర్ల నిర్మాణం ఎలా చేపడుతాడని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చారు. ఈ హామీలన్నీ నెరవేర్చాలంటే కేంద్రం బడ్జెట్ ఇస్తే తప్ప రాష్ట్ర బడ్జెట్ తో ఈ హామీలు సాధ్యం కావని ఆయన అన్నారు. మాజీ సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్ ను అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దాడని అన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ ప్రకాశంలో 4లక్షల ఎకరాలకు సాగునీరు, 20 లక్షల మందికి త్రాగునీరు అందుతాయని ఆయన అన్నారు. ఈ సంవత్సరం అన్ని రకాల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన నష్టపరిహారం ఇచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదని ఆయన విమర్శించారు. సామాన్య ప్రజానీకానికి ఏ మాత్రం అవసరం లేని రాజధాని పేరుతోటి మొత్తం రాష్ట్రాన్ని మరొకసారి అప్పులు ఊబిలోకి చంద్రబాబు తీసుకెళు _న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి. శ్రీనివాస్, సీపీఐ సీనియర్ నాయకులు టీసిహెచ్ చెన్నయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాధం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ కృష్ణ గౌడ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మన్నే సాంబశివరావు, బాణాల రామయ్య, ప్రజానాట్యమండల నాయకులు గుంటూరు శ్రీను, వై వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, కే గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాలికా విద్యను కొనసాగించాలి
### కిశోర వికాసం రెండో సెషన్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 6)

కిశోర వికాసం రెండో సెషన్ కార్యక్రమం చీర్లదిన్నె ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో 11- 18 సంవత్సరముల కిషోర్ బాలికలకు సమావేశం నిర్వహించారు. రుతుక్రమం స్త్రీలలో వచ్చే సహజ ప్రక్రియ అని ఇది లేకపోతే మానవజాతే లేదని అన్నారు. రుతు క్రమానికి ముందు వచ్చే మార్పులు, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, సానిటరీ నాప్కిన్స్ వాడకం, కౌమారదశలో బాలికల్లో కలిగే మార్పులు, స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాలను గురించి అవగాహన కలిగించారు. రుతుస్రావం వలన రక్తహీనత కలుగుతుందని, నివారణకు తృణ ధాన్యాలు, తాజా పండ్లు ,కూరగాయలు, ఆకుకూరలు ,గుడ్లు, పాలు చేపలు, మాంసం ,ఎండిన పండ్లు, గింజలు ,బీన్స్, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలన్నారు. బాలికలందరూ 18 సంవత్సరాలు నిండు వరకు బాల్యవివాహాలు చేసుకోకూడదని, బాలిక విద్యను కొనసాగించాలని, లింగ వివక్షత, లైంగిక వేధింపులు నుండి రక్షణ, సంపూర్ణ పోషకాహారం గురించి అవగాహన కల్పించిరి. బాల్య వివాహం నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు, మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఐ. రాజ్యలక్ష్మి, బి శిరీష, బి రజిని, ఏ వరలక్ష్మి పాల్గొన్నారు.

## ఆనాడు అధికారం ఉందని విర్రవీగిన తాడేపల్లి క్లర్క్ ఇప్పుడు ఏ కలుగులో దాక్కున్నాడు
### సజ్జల భూకబ్జా పర్వం పై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫైర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

గత ప్రభుత్వంలో ఐదేళ్లూ బ్లూ మీడియాను పార్టీ ఆఫీసుకు పిలిపించుకుని ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇచ్చిన సజ్జల నోరు నేడెందుకు మూగబోయిందని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. నాడు చంద్రబాబు నాయుడుపైనా, నాటి ప్రతిపక్ష పార్టీల ప్రజా పోరాటాలపైనా నీతి మాలిన వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి, 64 ఎకరాల అటవీ, ఎసైన్డ్ భూముల కబ్జాపై సమాజానికి సమాధానం చెప్పి తీరాలన్నారు. అధికారం ఉన్నప్పుడు ఎగిరిపడిన ఆ తాడేపల్లి క్లర్క్...తప్పులు, నేరాలు,ఘోరాలు చేశాడు కాబట్టే నేడు కలుగులో దాక్కున్నాడన్నారు. అటవీ భూమలు మింగేసిన సజ్జలపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## జిల్లా ఎస్పీ పై కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి ఘాటైన విమర్శలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

నెల్లూరు జిల్లాలో ఎన్నడూ లేని విధంగా అచ్చులు జరుగుతున్నాయంటూ కోవూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు గుర్తించారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్పీపై ఘాటైన వాక్యాలు చేశారు. ఏసి రూముల్లో ఉంటూ పాలన చేస్తే ఎట్లా అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. జిల్లాలో ప్రతిరోజు ఎందుకు హత్యలు జరుగుతున్నాయి అంటూ ఆయన అన్నారు. జిల్లా ఎస్పీ ఏసీ రూమ్ వదిలి బయటకు వచ్చి హత్యలు నివారించాలని ఆయన కోరారు. 5 వేలు ఇస్తే ఎమ్మెల్యేలు కూడా చంపుతారు. కోవూరు నియోజకవర్గంలో హత్య రాజకీయాలు ఇక ఆగాలని మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో 5 వేలు, 10 వేలు ఇస్తే నన్ను ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని హత్య చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఘాటైన ఆరోపణలు చేశారు. నియోజకవర్గంలోని పోలినాయుడు చెరువు వైసీపీ కార్యకర్త హత్య కేసును, వెనుక ఉన్న నిందితులను వెనువెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి పై కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు. కావలి పట్టణంలో 2018లో నమోదైన అమృత్ పైలాన్ ధ్వంసం కేసు రీ ఓపెన్ చేయటం ఉత్కంఠంగా మారింది. అప్పట్లో అక్కడ ప్రెస్ క్లబ్ నిర్మించాలని ఉద్దేశంతో కొందరు పైలాన్ ధ్వంసం చేశార అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఈ కేసును మరల ఓపెన్ చేశారు. అందులో భాగంగా నలుగురు విలేకరు లను సోమవారం అరెస్టు చేసి మా స్టేట్ ముందు హాజరుపరచగా డిమాండ్ విధించారు. అందులో కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై కూడా కేసు నమోదు చేయడం జరిగింది

# చంద్రబాబు స్కీంలన్నీ స్కాములే ఏ పథకం చూసినా అవినీతి మయమే

**బీసీ మహిళలను అడ్డం పెట్టి భారీ దోపిడీ**
**కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో రూ. 154 కోట్లకు స్కెచ్**
**ఐటీ, ఏఐ టెక్నాలజీ పేరు చెప్పి కుట్టుమిషన్లు పంచాడు**
**ఆ మిషన్లు ఇచ్చే పేరుతో కోట్లు కొల్లగొడుతున్నారు**
**టెండర్ల దశ నుంచి శిక్షణ వరకు ప్రతిదీ అవినీతే**
**మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మందల వెంకటశేషయ్య, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస యాదవ్**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

జేబులు నింపుకునే స్కీం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ స్కీం రచించినా దానివెనుక స్కాం తప్పకుండా ఉంటుంది. దానికి చరిత్రలో ఎన్నోవందల ఉదాహరణలున్నాయి. అలాంటిదే కొత్తగా మరో స్కాం బయటకొచ్చింది. బలహీన వర్గాల మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని చెప్పుకుంటూ కూటమి ప్రభుత్వం భారీ అవినీతికి తెరదీసింది. చంద్రబాబు మాటలకు చేతలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. పేదల పేరుతో సంపద కొల్లగొట్టడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. పేదలకు లబ్ధి చేకూర్చినట్టు పైకి చెప్పకుంటూ ఆయన ఆయన మనుషులు లాభపడతారు. చంద్రబాబు ఐటీ తెచ్చానని చెప్పుకుంటారు. ఏఐ టెక్నాలజీ గురించి మాట్లాడతారు. డ్రోన్లు వాడాలంటాడు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలంటాడు. చివరికి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తాడు. కుట్టు మిషన్ల పంపిణీ ద్వారా వారిని ఏ విధంగా ఐటీ ఉద్యోగులను చేస్తాడో అర్థంకాని పెద్ద శేష ప్రశ్న. కుట్టుమిషన్ల పంపిణీ పేరుతో తన అనుచరుల జేబులు మాత్రం బాగానే నింపుతున్నారు.

**ఒక్కో లబ్ధిదారు పేరుతో రూ. 16 వేలు దోపిడీ**

రూ. 221 కోట్లతో కూటమి ప్రభుత్వం కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టింది. 1,02,832 మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందించే పేరుతో చేపట్టిన స్కీమ్‌లోదాదాపు రూ.154 కోట్లకు పైగా దండుకోవడానికి సిద్ధమైంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న మహిళలకు శిక్షణ ఇస్తామని చెప్పిన చంద్రబాబు, ఆ పనులు ప్రారంభించకుండా దోపిడీకి మాత్రం డోర్లు బార్లా తెరిచారు. 1,02,832 మంది మహిళలకు శిక్షణ కోసం మొత్తం రూ. 221.08 కోట్లు కేటాయించారు. ఇందులో కుట్టుమిషన్‌కి రూ. 4300, ఒక్కో మహిళకు శిక్షణ కోసం రూ. 3 వేలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ విధంగా మొత్తం అయ్యే ఖర్చు రూ. 75.06 కోట్లే. మిగిలిన రూ. 154 కోట్లకు మాత్రం లెక్కలే లేవు. ఒక్కో లబ్ధిదారు పేరు మీద దాదాపు రూ. 16 వేల వరకు దోపిడీకి పాల్పడుతున్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది.




**మొబిలైజేషన్ అడ్వాన్సు పేరుతో రూ. 25 కోట్లు**

శిక్షణ పేరుతో 50 రోజుల్లోనే మొత్తం బిల్లులు కింద లాగేసేందుకు పథకం రూపొందించారు. టెండర్ నిబంధనల ప్రకారం బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు టైలరింగ్ శిక్షణ ప్రారంభమైన 15 రోజులకు 33 శాతం, 30 రోజులకు మరో 33 శాతం, 50 రోజులకు మిగిలిన 33 శాతం బిల్లులు చెల్లించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా పూర్తిస్థాయిలో కుట్టు శిక్షణే ప్రారంభం కాలేదు. మొబిలైజేషన్ అడ్వాన్సు కింద రూ.25 కోట్లను కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. నీకింత.. నాకింత రూల్ ప్రకారం ప్రభుత్వ ఖజానాను దోచుకోవడానికి బీసీ మహిళలను పావులుగా వాడుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఒక్కో లబ్ధిదారుకి 45 రోజులపాటు దాదాపు 360 గంటల శిక్షణ ఇవ్వాల్సి ఉంటే, కేవలం 135 గంటల మాత్రమే శిక్షణ ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారులబ్ధిదారులకు ట్రైనింగ్ కిట్ కూడా ఇవ్వడం లేదు. పేరున్న శిక్షణ సంస్థలను కాదని, కుట్టు శిక్షణ ఇచ్చేందుకు సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్), ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, సాంకేతిక కన్సల్టెన్సీ సంస్థ (ఏపీఐటీసీవో)తో పాటు కేంద్ర సంస్థ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్ యోజన (డీడీయూజీకేవై) ఉన్నాయి. వీటికి శిక్షణ కేంద్రాలు, శిక్షణ భాగస్వాములు ఉన్నారు. స్కిల్ పోర్టల్స్, అన్ని జిల్లాల్లో పర్యవేక్షణ వ్యవస్థ, సిబ్బంది సైతం ఉన్నారు. అయినా వాటిని కాదని ఆంధ్రప్రదేశ్ బీసీ సహకార ఆర్థిక సంస్థ ద్వారా స్కీమ్‌ను చేపట్టి భారీ స్కామ్‌కు మార్గం సుగమం చేసుకున్నారు. ఈ స్కీమ్ రచనలో కీలకపాత్ర పోషించిన ఒక రిటైర్డ్ అధికారికి తగిన ప్రోత్సాహకం ఇచ్చారని నాకు సమాచారం ఉంది.

**టెండర్లలోనూ మాయాజాలం**

దోచుకోవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని సిద్ధం చేసిన చంద్రబాబు, టెండర్ల దశ నుంచే చక్రం తిప్పడం మొదలైంది. ప్రి బిడ్‌లో మొత్తం 65 కంపెనీలు పాల్గొంటే 56 సంస్థలను ముందే తిరస్కరించారు. కుట్టు శిక్షణలో విశేష అనుభవంతో పాన్ ఇండియా కంపెనీగా గుర్తింపున్న ఐసీఏ కూడా ఇందులో ఉండటం విచిత్రం టెండర్లలో తక్కువ మొత్తానికి కోట్ చేసిన సంస్థను కాదని అంతకంటే ఎక్కువకు కోట్ చేసిన మరో రెండు సంస్థలను కలిపి రంగంలోకి దించారు. మిగిలిన 9 కంపెనీల్లో ఆరు సంస్థల టెండర్లను తెరవకముందే తమదైన శైలిలో పక్కకు తప్పించేశారు. అంటే.. మొత్తం 65 కంపెనీల్లో 62ను తొలగించేశారు. ఇది కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందే. చంద్రబాబు ప్రభుత్వం తమవారికి శిక్షణ కాంట్రాక్టు అప్పగించడానికి ఇన్ని అడ్డంకులు పెట్టినా తట్టుకుని.. శ్రీ టెక్నాలజీ తక్కువ మొత్తానికి కోట్ చేసి ఎల్1గా నిలిచింది. కానీ, దానిని బెదిరించి 5 శాతం పని మాత్రమే అప్పగించారు. ఎల్2, ఎల్3గా నిలిచిన సంస్థలకు మాత్రం 95 శాతం పని ఇచ్చారు. గతంలోనూ ఆదరణ పేరుతో మిషన్ పంపిణీ పేరుతో చంద్రబాబు ప్రభుత్వం మహిళలను వంచించారు. వైయస్ జగన్ హయాంలో మహిళలను తలెత్తుకుని జీవించేలా పథకాలను రూపొందించడం జరిగింది. ఈబీసీ నేస్తం, జగనన్న చేయూత, ఆసరా, అమ్మ ఒడి పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారు. బీసీల జీవితాల్లో వెలుగులు నింపితే, చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీలను అడ్డం పెట్టుకుని భారీ దోపిడీకి పాల్పడుతోంది. ఈ సమావేశంలో రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి శ్యామ్ సింగ్ ,జిల్లా అధికార ప్రతినిధి నెల్లూరు శివ ప్రసాద్ , డివిజన్ ఇన్చార్జి లు మహేష్ యాదవ్ , మాబాషా , నాయకులు అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు బాధితుల కుటుంబానికి ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)

ఇటీవల ఒంగోలు మండలం, పెద్ద దేవరంపాడు గ్రామంలో జరిగిన పిడుగుపాటు కారణంగా వడ్లమూడి వెంకటేశ్వర్లు సన్ ఆఫ్ అంజయ్య భార్య నూకసాని శిరీష ఆకస్మిక మృతికి చెందారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.4,00,000లను ఎక్స్ గ్రేషియా కింద మంజూరు చేయడం జరిగింది. ఈ ఎక్స్ గ్రేషియా చెక్కును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు మేయర్ గంగడ సుజాత లబ్ధిదారునికి అందించారు. ఈ కార్యక్రమంలో బంగి చిన్న ఓబులేసు, జిల్లా రెవెన్యూ అధికారి, స్థానిక మున్సిపల్ కమీషనర్ కోడూరి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ వాసు, కలెక్టరేట్ మేజిస్ట్రియల్ సూపరింటెండెంట్ సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ, బీసీ, యునైటెడ్ ఫోరం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పూనమల్లి అనుపమా



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

ఎస్సీ ఎస్టీ, బీసీ యునైటెడ్ ఫోరం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పూనమల్లి అనుపమను నియమిస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ అంబేద్కర్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి అండగా ఉండేందుకు మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. విద్యావంతురాలైన అనుపమను మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా నియమించడం వల్ల ఎంతో మంది మహిళలకు న్యాయం కలుగుతుందన్నారు. అనంతరం పూనమల్లి అనుపమ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ యునైటెడ్ ఫారం లోకి రావడం తనకు ఎంతో ఆనందకరమన్నారు చిన్నప్పుడు నుంచి సేవ అంటే తనకు చాలా ఇష్టమని సమాజంలో అట్టడుగు ఉన్న మహిళలకు తన వంతుగా సేవలందిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పల్లాల శీను పలిగిలి చిన్నయ్య, సాల్మన్, డానియల్, బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పొలం హద్దుల వివాదంలో జనసేన తరపున పరిష్కార మార్గం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 6)

గత ఎనిమిది సంవత్సరాలుగా ఇబ్బంది పడుతూ తన పొలం విషయంలో ఒకసారి ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసిన జనసేన వవ్వేరు మండల ఇంచార్జ్ మురళి పొలం విషయంలో చొరువ చూపిన బుచ్చి ఎమ్మార్వోని ప్రశంసించి గత ఏడు సంవత్సరాలుగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మురళిని పొలాన్ని హద్దులు ఏర్పరిచి కొంత నష్టపరిహారం కూడా ఇప్పించవలసిందిగా మాట్లాడిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల తెలిపారు.

# జీవో 77ను రద్దు చేయాలి

**నారా లోకేష్ దిష్టిబొమ్మ ప్రయత్నించిన ఏబీవీపీ కార్యకర్తలు**
**జీవో నెంబర్ 77 పైన స్పష్టమైన నిర్ణయం ఇవ్వకపోతే**
**ఐసెట్ పరీక్షను అడ్డుకుంటాం**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 6)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఒంగోలు శాఖ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో జీవో నెంబర్ 77 రద్దు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దిష్టిబొమ్మ దగ్ధానికి ప్రయత్నించడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు విభాగ్ కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 77 రద్దు చేయకుండా ఈ నెల 7న ఐసెట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జీవో నెంబర్ 77 పైన ఏ స్పష్టమైన నిర్ణయం ఇవ్వకపోతే రేపు జరిగే ఐసెట్ పరీక్షలు ఏబీవీపీ ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరుగుతుంది తెలియజేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం ఎంతో సిగ్గు పడాల్సిన విషయం ఎన్నికల ముందు తమ ప్రభుత్వం రాగానే జీవో 77ను రద్దు చేస్తాం అని చెప్పి ప్రభుత్వం ఏర్పడి నేటికి 327 రోజులవుతున్న దానిని పట్టించుకునే నాథుడే లేదు అని నేడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రభుత్వాన్ని నిలదీస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అంకిరెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కళ్ళు తెరిచి విద్యార్థుల వైపు చూడాలని అదేవిధంగా పీజీ విద్యార్థుల మెడ మీద కత్తిలా తయారైన జీవో 77ను ఐసెట్ పరీక్షలకు ముందే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ప్రతి పీజీ విద్యార్థి గొంతును కలుపుకుంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈనాడు సింహంలా గర్జిస్తూ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది. ఐసెట్ పరీక్షలకు ముందే జీవో 77ను రద్దు చేయకపోతే ఐసెట్ పరీక్షలను అడ్డుకుంటాం వెంటనే జీవోనం 77ను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, గురునాథ్, శామ్యూల్, అయ్యప్ప, నరేంద్ర, ఈశ్వర్ రెడ్డి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.









## పిడుగుపాటుకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలి

**తహసీల్దార్ వి పుల్లారావు**

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 6)



పిడుగుపాటుకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం వి.పుల్లారావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాబోయే రెండు మూడు రోజుల్లో ఉరుములతో కూడిన వర్షాలు పడవచ్చని కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు ఇంట్లోనే ఉండాలని, సముద్రము, సరస్సులు, కొలనులు మరియు చెరువుల దగ్గర ఉంటే వెంటనే దూరంగా వెళ్లాలని, రేపు లోహము కలిగిన నిర్మాణాలకు దూరంగా ఉండాలని, ఉరుములు శబ్దం రాగానే పొలంలో ఉన్న రైతులు, పశు పోషకదారులు వెంటనే సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని, బహిరంగ ప్రదేశాలలో ఉండి సురక్ష ప్రాంతాలకు వెళ్ళటానికి వీలు లేనప్పుడు రబ్బర్ చెప్పు ధరించి ,చెవులు మూసుకొని, మోకాలపై కూర్చోవాలని, దీనివల్ల ఉరుములు మెరుపుల నుండి కాపాడుకోవచ్చని, ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు ఇంట్లో ఉన్న వ్యక్తులు తలుపులు కిటికీలు మూసి ఉంచాలని, పిడుగు పాడిన వారిని తాకవచ్చని వెంటనే సహాయర్థం దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వెళ్లాలని, ఉరుములు మెరుపులు సంభవించినప్పుడు చెట్ల కింద ఉండకూడదని, ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైలు చార్జర్లు ఉపయోగించరాదని, మోటార్ సైకిళ్లు ట్రాక్టర్లు వివిధ వాహనాలు తీగల కు దూరంగా ఉండాలని, వాహనంలో ఉంటే లోహు భాగాలను తాకరాదని ఆయన తెలిపారు.

## నేటి నుంచి కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు

**తహసీల్దార్ వి పుల్లారావు**

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 6)

నేటి నుంచి కొత్త రేషన్ కార్డ్ దరఖాస్తు చేసుకునేవారు రేషన్ కార్డ్ సైట్ ఓపెన్ అవుతుందని, మండలంలోని ఎవరైనా కొత్త రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునేవారు చేసుకోవచ్చని, పిల్లలు, కొత్తగా పెళ్లయిన వారు తల్లిదండ్రుల కార్డు నుంచి విడిపోయి కొత్త రేషన్ కార్డు పెట్టుకోవచ్చని తహసీల్దార్ వి పుల్లారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com